# ఆధ్యాత్మిక వైభవానికి అల్లీపురం వేదికగా

# శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం...

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**20 ఎకరాల్లో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం**

**ఈ నెల 12న అంగరంగ వైభవంగా భూమి పూజ**

**అమరావతిలోని ఆలయ నమూనాలో ఆగమ శాస్త్రం ప్రకారం నిర్మాణం**

**ఖమ్మం ఆధ్యాత్మిక, పర్యాటక అభివృద్ధికి ఆలయ నిర్మాణాలు దోహదం**

**భూమిపూజ కార్యక్రమానికి భక్తులు, అన్ని సంఘాలు పెద్ద ఎత్తున తరలిరావాలి**



ఖమ్మం మెట్రో ఈవెనింగ్ అక్టోబర్ -3ఖమ్మం నగరంలో ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత పెంపొందించేలా అల్లీపురంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.

భద్రాద్రి రాముడు కొలువైన ఖమ్మం జిల్లాలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నిర్మాణం చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఖమ్మం నగరంలోని అల్లీపురం వద్ద టీటీడీ ఆధ్వర్యంలో నిర్మించనున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ స్థలాన్ని శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ఆలయ నిర్మాణానికి కేటాయించిన భూమి విలువ సుమారు రూ.100 కోట్ల వరకు ఉంటుందని అన్నారు. భూసేకరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ నిర్మాణానికి ఎంతో భక్తి భావంతో ఆమోదం తెలిపారని మంత్రి పేర్కొన్నారు. టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు సహకారంతో ఆలయ నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించేలా సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు.

ఈ నెల 12న అంగరంగ వైభవంగా భూమి పూజ:

శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ఈ నెల 12న అల్లీపురం వద్ద ఆలయ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు.

అమరావతిలోనీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నమూనాలోనే అల్లీపురంలో ఆలయాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ఆగమ శాస్త్ర నిబంధనలకు అనుగుణంగా ఆలయ నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. భూమిపూజ కార్యక్రమానికి ఖమ్మం నగరంలోని అన్ని సంఘాలు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చారు.

ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు.

ఖమ్మం నగరం నుంచే కాకుండా నల్గొండ, వరంగల్ తదితర జిల్లాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చేలా భూమి పూజ కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలని మంత్రి సూచించారు. మీడియా ప్రతినిధులు ప్రత్యేక కథనాలు ప్రచురిస్తూ కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు.

**ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా ఖమ్మం:**

ఖమ్మం నగరంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ ఆలయం, స్వామి నారాయణ విద్యా సంస్థ, తదితర నిర్మాణాలు జరుగుతున్నా యని మంత్రి తెలిపారు. వీటితో ఖమ్మం నగరంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెంపొందడంతో పాటు పర్యాటక రంగానికి కూడా ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు.

పర్యాటక రంగానికి ఉపయోగపడే విధంగా విశాలమైన పార్కింగ్ సౌకర్యంతో హరిత హోటల్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు.

భూసేకరణ పూర్తి చేసిన అదనపు కలెక్టర్‌కు అభినందనలు :

ధంసలాపురం ఎగ్జిట్, ఇంటిగ్రేటెడ్ స్కూల్, స్వామి నారాయణ విద్యా సంస్థలు ఇస్కాన్ ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, తదితర అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన భూసేకరణను రైతులను ఒప్పించి విజయవంతంగా పూర్తి చేసిన అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిని మంత్రి అభినందించారు. రైతులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయడం అభినందనీయమని అన్నారు.

ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి స్థలాన్ని గుర్తించాలి :

ఖమ్మం నగరానికి సంబంధించి ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. కార్యాలయ నిర్మాణానికి అనువైన ప్రాంతాన్ని గుర్తించి, అవసరమైన స్థల సేకరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

నగర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి :

ఖమ్మం నగరంలో చేపడుతున్న రోప్‌వే, కేబుల్ బ్రిడ్జి, మెడికల్ కాలేజీ, మున్నేరు రిటైనింగ్ వాల్, తదితర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. భవిష్యత్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఆయా అభివృద్ధి పనులను ప్రారంభించేలా పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఖమ్మం నగర అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు సమన్వయంతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఖమ్మం ప్రాంతంలో గుర్తించిన అక్రమ మైనింగ్‌పై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.

భూమి పూజకు పటిష్ట ఏర్పాట్లు: మున్సిపల్ కమిషనర్

ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి నిర్వహించనున్న భూమిపూజ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పటిష్ఠంగా చేపడతామని తెలిపారు. స్వామివారి దయతో ఆలయ నిర్మాణ పనులను రికార్డు సమయంలో పూర్తి చేసి ఖమ్మం నగరానికి తలమానికంగా నిలిచేలా కృషి చేస్తామని అన్నారు.

ఆధ్యాత్మిక ప్రాంగణంగా అల్లీపురం: సుడా చైర్మన్

అల్లీపురం ప్రాంతం మొత్తం శ్రీ వెంకటేశ్వర స్వామి నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకునేలా ఆలయ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నెల 12న నిర్వహించనున్న భూమిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఆలయ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభమయ్యేలా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు టీటీడీ చైర్మన్‌తో సమన్వయం చేస్తున్నారని తెలిపారు.

తిరుమల ఆధ్యాత్మిక ప్రతిబింబంగా ఆలయం: రాయల నాగేశ్వరరావు

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్యాత్మిక ప్రతిబింబించేలా అల్లీపురంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణం జరుగుతుందని తెలిపారు. స్వామి నారాయణ ఆలయం, మెడికల్ కాలేజీ, ఇస్కాన్ ఆలయం, తదితర నిర్మాణాలతో ఖమ్మం జిల్లాను పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా, విద్యాపరంగా, వైద్యపరంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం పేదల ఇంటికే సంక్షేమాన్ని చేరవేస్తోంది...

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**ఎల్‌నినో పరిస్థితుల్లో చెక్‌డ్యామ్ నిర్మాణంతో రైతులకు ఎంతో ప్రయోజనం**

**అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి కులం, మతం, రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు**

**కట్టుకాచారం గ్రామంలో 35 నెలల్లో రూ.13.50 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు**

**రూ. 6.65 కోట్లతో నిర్మించిన చెక్‌డ్యామ్ ప్రారంభం**

**రూ.2.50 కోట్లతో కట్టుకాచారం పీపీవీ నుంచి బట్టుకుంటవాగు వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**



మెట్రో ఈవినింగ్ నేలకొండపల్లి అక్టోబర్ 03:నేలకొండపల్లి మండలం ప్రజా ప్రభుత్వం పేదల ఇంటికే సంక్షేమాన్ని చేరవేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శనివారం నేలకొండపల్లి మండలంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.తో కలిసి మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కట్టుకాచారం గ్రామంలో పాలేరు వాగుపై రూ.6.65 కోట్ల వ్యయంతో నిర్మించిన చెక్‌డ్యామ్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం కట్టుకాచారం పీపీవీ నుంచి బట్టుకుంటవాగు వరకు రూ.2.50 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రూ.6.65 కోట్లతో నిర్మించిన చెక్‌డ్యామ్‌ను ప్రారంభించడం ఎంతో సంతృప్తినిచ్చిందని అన్నారు. ఈ చెక్‌డ్యామ్‌తో కట్టుకాచారం, కొత్తగూడెం, పరిసర గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగి రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. కట్టుకాచారం పీపీవీ నుంచి బట్టుకుంటవాగు వరకు రూ.2.50 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్లు మంత్రి తెలిపారు.రాయగూడెం నుంచి తక్కెళ్లపాడు వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్లు, కట్టుకాచారం గ్రామ అంతర్గత రోడ్లకు రూ.52 లక్షలు, విద్యుత్ లైన్ల మార్పిడికి రూ.7.50 లక్షలు, తాగునీటి వసతుల కోసం రూ.3.50 లక్షలు, అంగన్‌వాడీ భవనం నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. కట్టుకాచారం గ్రామంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 35 నెలల్లో సుమారు రూ.13.50 కోట్లతో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎల్‌నినో పరిస్థితులు నెలకొన్నాయని, దీంతో నీటి లభ్యతపై ప్రభావం పడుతోందని మంత్రి అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కట్టుకాచారం వద్ద చెక్‌డ్యామ్ నిర్మాణం పూర్తవడం రైతులకు ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. చెక్ డ్యామ్ వల్ల భూగర్భ జలాలు పెరగడంతో పాటు సాగునీటి లభ్యత మెరుగుపడు తుందని అన్నారు. చెక్‌డ్యామ్ నిర్మాణంతో రైతులు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా తాగునీటి సమస్య కూడా ఏర్పడుతోందని, ఎల్‌నినో ప్రభావంతో అనేక గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఎదురవు తున్నాయని మంత్రి తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి కూడా సవాలుగా మారుతున్న నేపథ్యంలో తెలంగాణలో విద్యుత్ సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని చెప్పారు.

చెక్‌డ్యామ్‌తో 250 ఎకరాల ఆయకట్టుకు సాగునీటి ప్రయోజనం: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఇటీవల సమీప గ్రామంలో పర్యటించిన సమయంలో చెక్‌డ్యామ్ వల్ల రైతులు ఎంతో సంతోషంగా ఉన్నట్లు గమనించామని తెలిపారు. కట్టుకాచారం వద్ద నిర్మించిన చెక్‌డ్యామ్ ద్వారా సుమారు 250 ఎకరాల ఆయకట్టుకు సాగునీటి ప్రయోజనం కలుగుతుందని అన్నారు.ఈ చెక్‌డ్యామ్‌తో భూగర్భ జలాలు కూడా మెరుగుపడతాయని, గ్రామంలో నీటికి ఇబ్బంది లేకుండా నీటి లభ్యత పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రూ.6.65 కోట్ల వ్యయంతో చేపట్టిన చెక్‌డ్యామ్ నిర్మాణ పనులను కేవలం ఆరు నెలల్లోనే పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ వాసంతి, ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ సైదులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రైతులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ప్రిలిమినరీ మాక్ టెస్ట్‌కు విశేష స్పందన

**సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు.**



సత్తుపల్లి మెట్రోన్యూస్సత్తుపల్లి జేవియర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ప్రిలిమినరీ మాక్ టెస్ట్‌కు విశేష స్పందన లభించింది. శనివారం కళాశాలలో ఓఎంఆర్ పద్ధతిలో నమూనా పరీక్షను నిర్వహించారు.పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆవిష్కరించి, పరీక్షను ప్రారంభించారు. ఈ మాక్ టెస్ట్‌కు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి 76 మంది అభ్యర్థులు హాజరయ్యారు.పరీక్ష ఫలితాలను వాట్సాప్ గ్రూప్ ద్వారా అభ్యర్థులకు వెల్లడించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రానున్న నవంబర్, డిసెంబర్ మొదటి వారంలో మరోసారి నమూనా పరీక్షలు నిర్వహించి, కానిస్టేబుల్ ఉద్యోగ పరీక్షలకు అభ్యర్థులను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేసేందుకు తమవంతు కృషి చేస్తామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. గోపి తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కోరారు.కార్యక్రమంలో పరీక్ష నిర్వాహకులు డాక్టర్ ఎస్. బాబు, డాక్టర్ కె. పద్మారాణి, పీర్ సాహెబ్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు నగర అధ్యక్షుడు గా రాపర్తి శరత్

**నూతన కమిటీకి స్వాగతం:- శెట్టి**



ఖమ్మం మెట్రో ఈవెనింగ్ అక్టోబర్ 03: ఖమ్మం నగర మున్నూరు కాపు కమిటీ అధ్యక్షులుగా మాజీ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్, కార్యదర్శిగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎగుమతి శాఖ కార్యదర్శి భైరిశెట్టి శ్రీనివాసరావు, కోశాధికారిగా గంగిశెట్టి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు.

ఈ ఎంపిక ప్రక్రియ పెద్దలు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు జిల్లా ట్రస్టు బోర్డు కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య జిల్లా మహిళా అధ్యక్ష కార్యదర్శులు పగడాల మంజుల-తోట సుజలరాణి పెద్దలు తాళ్లూరి హనుమంతరావు , మేకల శ్రీనివాస రావు,పసుపులేటి నాసరయ్య, తాళ్లూరి సోమయ్య , కార్పొరేటర్ లు పాలేపు వెంకట రమణ, చామకూరి వెంకట నారాయణ, గోళ్ళ వెంకట్, మడూరు ప్రసాదు, వెన్న పందు, దేవిశెట్టి వెంకటేశ్వర్లు, సి హెచ్ విప్లవ కుమార్ తదితరుల సమక్షంలో జరిగింది..నూతన అధ్యక్ష కార్యదర్శి లు మాట్లాడుతూ తమ మీద ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తామని విద్యా, వైద్యం ఇతర అవసరాల్లో పేద మున్నూరు కాపులకు అండగా ఉంటామని తెలిపారు. కీర్తి శేసులు మేకల సంగయ్య, మలిశెట్టి వరదయ్య, కనకం సత్యం, రాపర్తి రంగారావుల ఆదర్శాలు, వారి పోరాటాలను గుర్తు ఉంచుకొని వారి అడుగుజాడల్లో నడుస్తామని తెలిపారు.

## పాలేరు నియోజకవర్గంలో అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి న భారతీయ జనతా పార్టీ పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నున్నా రవికుమార్



పాలేరు మెట్రో ఈవినింగ్ అక్టోబర్ 3దేశాభివృద్ధే లక్ష్యంగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా.. నవ భారత నిర్మాణానికై అహర్నిశలు కృషి చేస్తున్న మన గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోడీ 25 ఏళ్ల సుదీర్ఘ, నిస్వార్థ ప్రజా సేవను పురస్కరించుకుని నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా.. ఈరోజు నేలకొండపల్లి మండలం అనాసాగరం లో చేపట్టిన 'అంగన్ మిలన్ సేవ' కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పాలేరు ఇంచార్జ్ నున్నా రవికుమార్ పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి భావి భారత పౌరులను వారికి పౌష్టిక ఆహారం లోపం లేకుండా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు మరియు ఆరు నెలల పసిపిల్లల నుండి ఆరు సంవత్సరాల వయసు వరకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ సమయానికి టీకాలు, వ్యాక్సిన్లు అందిస్తూ ఎంతో సేవ చేస్తున్నటువంటి అంగన్వాడీ కేంద్రాలలో ఉండే టీచర్లు ఆయాలు, గ్రామాల్లో ఆశా వర్కర్లు ఎంతో నిస్వార్థంగా సేవ చేస్తున్నారని వారి సేవలను కొనియాడుతూ వారిని శాలువాతో సత్కరించాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునివ్వడం జరిగింది ఇందులో భాగంగా ఈరోజు అనాసాగరం గ్రామంలోని అంగన్వాడి వారిని శాలువాతో సత్కరించడం జరిగింది.

ప్రజలకు సేవ చేయాలనే ప్రధాని మోదీ గొప్ప స్ఫూర్తిని చాటిచెప్పేలా చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డు రాంబాబు, భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కోటి హనుమంతరావు , రాష్ట్ర మైనార్టీ మోర్చా నాయకులు షరీఫుద్దీన్ ,జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మీగడ గోపి, జిల్లా నాయకులు వెలిగేటి గిరి, రాయల మురళి, వెలిగేటి వెంకటేష్ మరి కొంతమంది గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

పాలేరు నియోజకవర్గంలో అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి న భారతీయ జనతా పార్టీ పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నున్నా రవికుమార్



పాలేరు మెట్రో ఈవినింగ్ అక్టోబర్ 3దేశాభివృద్ధే లక్ష్యంగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా.. నవ భారత నిర్మాణానికై అహర్నిశలు కృషి చేస్తున్న మన గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోడీ 25 ఏళ్ల సుదీర్ఘ, నిస్వార్థ ప్రజా సేవను పురస్కరించుకుని నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా.. ఈరోజు నేలకొండపల్లి మండలం అనాసాగరం లో చేపట్టిన 'అంగన్ మిలన్ సేవ' కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పాలేరు ఇంచార్జ్ నున్నా రవికుమార్ పాల్గొన్నారు.నేటి బాలలే రేపటి భావి భారత పౌరులను వారికి పౌష్టిక ఆహారం లోపం లేకుండా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు మరియు ఆరు నెలల పసిపిల్లల నుండి ఆరు సంవత్సరాల వయసు వరకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ సమయానికి టీకాలు, వ్యాక్సిన్లు అందిస్తూ ఎంతో సేవ చేస్తున్నటువంటి అంగన్వాడీ కేంద్రాలలో ఉండే టీచర్లు ఆయాలు, గ్రామాల్లో ఆశా వర్కర్లు ఎంతో నిస్వార్థంగా సేవ చేస్తున్నారని వారి సేవలను కొనియాడుతూ వారిని శాలువాతో సత్కరించాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునివ్వడం జరిగింది ఇందులో భాగంగా ఈరోజు అనాసాగరం గ్రామంలోని అంగన్వాడి వారిని శాలువాతో సత్కరించడం జరిగింది.ప్రజలకు సేవ చేయాలనే ప్రధాని మోదీ గొప్ప స్ఫూర్తిని చాటిచెప్పేలా చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డు రాంబాబు, భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కోటి హనుమంతరావు , రాష్ట్ర మైనార్టీ మోర్చా నాయకులు షరీఫుద్దీన్ ,జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మీగడ గోపి, జిల్లా నాయకులు వెలిగేటి గిరి, రాయల మురళి, వెలిగేటి వెంకటేష్ మరి కొంతమంది గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### ప్రతి 30 కి.మీ.కు అంబులెన్స్, క్రేన్, హెల్పర్ ఏర్పాటు చేయాలి

### -జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.




నల్గొండ బ్యూరో, మెట్రో న్యూస్ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. నేషనల్ హైవేలపై ప్రతి 30 కిలోమీటర్లకు ఒక అంబులెన్స్, క్రేన్, హెల్పర్‌ను అందుబాటులో ఉంచాలని అన్నారు . శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా రోడ్డు భద్రత కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని , 26 మంది అధికారులతో ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ నిరంతరం రోడ్డు భద్రతను పర్యవేక్షించాలని , జంక్షన్ల వద్ద ఒక్క ప్రాణం కూడా కోల్పోకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మిర్యాలగూడ--నందిపాడు రహదారి, చిట్యాల--నార్కట్‌పల్లి, కొండమల్లేపల్లి--ఆలగడప, డిండి--కొండపల్లి, నార్కట్‌పల్లి--వాడపల్లి మార్గాల్లో ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, దామరచర్ల రైల్వే బ్రిడ్జి, లైటింగ్ ఏర్పాటు చేయాలని కట్టంగూర్ పెట్రోల్ బంక్ ప్రాంతాల్లో అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని .ఎన్‌హెచ్-65పై ఆక్రమణలను తొలగించాలని, రోడ్లపై వాహనాలు నిలిపి ఉంచకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ పరిధిలో రోడ్ల ఆక్రమణలను తొలగించాలని, ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని బ్లాక్‌స్పాట్లను గుర్తించి తదుపరి సమావేశం నాటికి వాటి సంఖ్యను తగ్గించేలా కార్యాచరణ రూపొందించాలని , రోడ్డు ప్రమాదాల నివారణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నేషనల్ హైవేలపై సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణ వైద్యసేవలు అందించేందుకు అవసరమైన ప్రాంతాల్లో ట్రామా కేర్ హెల్త్ సెంటర్ల ఏర్పాటుకు సీఎస్ఆర్ నిధులను వినియోగించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోకి లారీల రాకపోకలకు సమయపాలన విధించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఎన్‌హెచ్-65 పరిధిలో ప్రమాదాలకు కారణమవుతున్న డాబాల దగ్గర లారీలను ఆపకుండా చూసుకోవాలనీ సంబంధిత డాబాల యజమానులతో ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించాలని, జిల్లాలో ప్రస్తుతం 30 బ్లాక్‌స్పాట్లు ఉన్నాయని, తదుపరి సమావేశం నాటికి వాటిని తగ్గించేలా ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని చెప్పారుఈ సమావేశానికి రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ శ్రీవాణి ,జిల్లా రెవిన్యూ అధికారి దశరథ , జాతీయ రహదారులు ఆర్ అండ్ బి పంచాయతీరాజ్, ఎక్సైజ్ తదితర శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.

## విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేత



మెట్రో న్యూస్ చిట్యాల (అక్టోబర్ 03)మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత స్కూల్ యూనిఫామ్స్ (రెండవ జత) అందజేసిన గ్రామ సర్పంచ్ శ్రీమతి శ్రీ సాగర్ల భానుశ్రీ భిక్షం అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా విద్యార్థులకు అన్ని వసతులను ఉచితంగా అందజేస్తూశీదని కావున విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోని మీ భవిష్యత్తును తీర్చిదిద్దుకోని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. వెంకన్న, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పట్ల మౌనిక జనార్దన్, ఉపాధ్యాయులు బి.యాదయ్య,శిరీష,పుష్పలత, భవాని,వివికె అనూరాధ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకుని పరామర్శించిన ఎమ్మెల్యే



మెట్రో న్యూస్ చిట్యాల (అక్టోబర్ 03) మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్రా వినోద మోహన్ భర్త మోహన్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోని అనంతరం గ్రామంలో గౌడ కులస్థుల విజ్ఞప్తి మేరకు తన సొంత నిధులతో 5 లక్షల రూపాయల వ్యయంతో గౌడ సంఘ భవనము నిర్మాణ అనుమతి పత్రాన్ని గ్రామ గౌడ కుల పెద్దలకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారి వెంటచిట్యాల మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు జనసేన సన్నద్ధం



మెట్రోన్యూస్(అక్టోబర్03)నేరేడుచర్ల: రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థి గడల శ్రీనివాసరావు విజయానికి సమష్టిగా కృషి చేయాలని జనసేన పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.నేరేడుచర్లలో జనసేన పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజూర్‌నగర్ కో-ఆర్డినేటర్లు యడమ రాజేష్,పనుతుల జయరాం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికల విధానం,పట్టభద్రుల ఓటర్ల నమోదు,క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణపై నాయకులు,కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఓటు హక్కుకు అర్హులైన పట్టభద్రులకు ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని సూచించారు.యువత ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించడంతో పాటు,జనసేన సిద్ధాంతాలు,అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ సరికొప్పుల విజయలక్ష్మి--నాగేశ్వరరావు,అందే శ్రీను,సైదులు యాదవ్,కొమ్మరాజు శ్రీను,హసన్మియా,సాయి చరణ్,నరేష్ కీసర,మధు,మట్టయ్య,గోపి,వంశీ,మణిబాబు తదితర జనసేన నాయకులు,కార్యకర్తలు పట్టభద్రులు పాల్గొన్నారు.

## మంత్రివర్గ క్యాబినెట్ లో లంబాడీలకు చోటు కల్పించాలి

### పృథ్వీరాజ్ నాయక్ ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి విజ్ఞప్తి



మెట్రో న్యూస్, (అక్టోబర్ 03)సూర్యాపేట ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నికల ప్రచార కమిటీ కో కన్వీనర్ పృధ్వీరాజ్ నాయక్ జాటోత్ ఆధ్వర్యంలో వివిధ యూనివర్సిటీ లకు చెందిన లంబాడి సామాజిక వర్గ ప్రొఫెసర్ లు , మేధావులు , కాంగ్రెస్ పార్టీ లంబాడా యువ నాయకులు రానున్న తెలంగాణ క్యాబినెట్ విస్తరణ లో లంబాడి సామాజిక వర్గానికి మంత్రి విస్తరణలో చోటు కల్పించాలని , నామినేటెడ్ పదవుల్లో లంబాడీలకు పెద్ద ఎత్తున్న అవకాశాలు కలిపించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని హైదరాబాదులోని ఆయన నివాసం లో శనివారం కలిసి విజ్ఞప్తి చేశారు . తెలంగాణ రాష్ట్ర, సంస్కృతి, సాంప్రదాయాలలో ముఖ్య భూమిక పోషిస్తున్న లంబాడీలకు పెద్ద పీట వేయాలని కోరారు. సమావేశం లో టీపీసీసీ అధికార ప్రతినిధి దారావత్ వెంకన్న నాయక్ , టీపీసీసీ రాష్ట్ర నాయకులు, ప్రొఫెసర్ డాక్టర్. బానోత్ సంజయ్ నాయక్ , టీపీసీసీ స్పోక్స్ పర్సన్ తేజావత్ వెంకట్ నాయక్ , తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు శివ రాథోడ్ , ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకులు డాక్టర్ జె, బాలాకోటి నాయక్ , ప్రొఫెసర్ డాక్టర్ అనంతరం , ప్రొఫెసర్ డాక్టర్ మొహినుద్దీన్ , టీపీసీసీ డాక్టర్స్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వడ్త్యా రాహుల్ నాయక్, పాల్గొన్నారు .

## పెద్దాపురం చెరువు కట్టకు భారీ పగుళ్లు

### ప్రమాదకరంగా మారిన వైనం

### పట్టించుకోని అధికారులు..

### మరమ్మతుల కోసం గ్రామస్తుల ఎదురుచూపు



మెట్రో న్యూస్ నాంపల్లి: నల్గొండ జిల్లా నాంపల్లి మండలం పెద్దాపురం గ్రామంలోని చెరువు కట్ట నిర్వహణ లేక అధ్వాన స్థితికి చేరుకుంది. కట్టపై పెద్దపెద్ద పగుళ్లు ఏర్పడి పలుచోట్ల కట్ట ఉపరితలం చీలిపోయినయి,కట్టపై దట్టంగా పొదలు, పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది.

అడుగడుగునా పగుళ్లు

చెరువు కట్టపై ఏర్పడిన పగుళ్లు చిన్నచిన్నవిగా కాకుండా కొన్ని ప్రాంతాల్లో పొడవుగా, లోతుగా ఏర్పడ్డాయి. కట్టపై నుంచి వెళ్లే దారిలో కూడా పగుళు న్నాయి. కట్టకు ఆనుకుని దట్టమైన చెట్లు, పొదలు పెరగడంతో కట్టను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారా లేదా అన్న సందేహాలు గ్రామస్తుల్లో వ్యక్తమవుతున్నాయి.

**వర్షాలకు మరింత ముప్పు**

వర్షాకాలంలో చెరువులోకి భారీగా నీరు చేరినప్పుడు కట్టపై నీటి ఒత్తిడి పెరిగే అవకాశం ఉంటుంది. ఇప్పటికే పగుళ్లు ఉన్న ప్రాంతాల్లో పరిస్థితి మరింత దిగజారితే కట్ట బలహీనపడే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందువల్ల వర్షాలు పూర్తిగా కురిసేలోపే సంబంధిత అధికారులు కట్టను పరిశీలించి అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

**తక్షణమే పరిశీలించాలి**

చెరువు కట్టపై ఏర్పడిన పగుళ్లను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి తీవ్రతను అంచనా వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. కట్టపై పెరిగిన ముళ్లపొదలను తొలగించడంతో పాటు, దెబ్బతిన్న ప్రాంతాల్లో అవసరమైన మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కట్టకు శాశ్వత రక్షణ చర్యలు చేపట్టి భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరుతున్నారు.

## రూ. 3 లక్షల విలువైన 9 బైక్‌ల స్వాధీనం:

### గరిడేపల్లిలో దొంగల ముఠా గుట్టురట్టు



మెట్రో న్యూస్(అక్టోబర్ 03),గరిడేపల్లి:విలాసవంతమైన జీవితం, వ్యసనాలకు బానిసై బైక్‌ల దొంగతనాలకు పాల్పడుతున్న నాలుగురు సభ్యుల ముఠాను గరిడేపల్లి పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి సుమారు రూ. 3 లక్షల విలువైన 9 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు హుజూర్ నగర్ సీఐ చలమంద రాజు వెల్లడించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ కేసుకు సంబంధించిన వివరాలను తెలపడం జరిగింది.ఈ నెల 29న కీతవారిగూడెంలో పార్క్ చేసిన మండవ శివశంకర్ అనే వ్యక్తికి చెందిన హెచ్‌ఎఫ్ డీలక్స్ బైక్ (టా05 జూా 1171) చోరీకి గురైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. శనివారం ఉదయం ఎస్సై బి. శ్రీకాంత్ గౌడ్ తమ సిబ్బందితో కలిసి కల్మల్ చెరువు క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో మిర్యాలగూడ వైపు బైక్‌పై వెళ్తున్న ఇద్దరు యువకులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా, అనుమానంతో వారిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల విచారణలో నిందితులు గరిడేపల్లికి చెందిన తోకల మధు (22), తమిళనాడుకు చెందిన క్షేమ ముగేష్ కుమార్ (26) అని తేలింది. వీరితో పాటు పోనుగోడు గ్రామానికి చెందిన బైక్ మెకానిక్ షేక్ జానీపాషా (23), అప్పన్నపేటకు చెందిన ఒక మైనర్ కలిసి ముఠాగా ఏర్పడినట్లు సీఐ చరమంద రాజు తెలిపారు.

గత జూన్ నెల నుండి సూర్యాపేట, మిర్యాలగూడ, దామరచర్ల, రామన్నపేట, నార్కట్‌పల్లి, కీతవారిగూడెం తదితర ప్రాంతాల్లో ఈ మోటార్ సైకిళ్లను దొంగిలించినట్లు నిందితులు ఒప్పుకున్నారు. చోరీ చేసిన బైకులను మెకానిక్ జానీపాషా వద్దకు తీసుకెళ్లి చిన్నచిన్న మరమ్మతులు చేయించి, తక్కువ ధరకే విక్రయించి వచ్చిన డబ్బులను పంచుకోవాలని పథకం వేసినట్లు సీఐ పేర్కొన్నారు.నిందితుల వద్ద నుంచి రూ. 3 లక్షల విలువ చేసే 9 బైక్‌లను స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై బత్తిని శ్రీకాంత్ గౌడ్, రైటర్ నాగేశ్వరరావు, ఏఎస్సై గౌరీశంకర్, సిబ్బంది నగేష్, ప్రశాంత్, సురేష్, రవీందర్, కరుణాకర్ తదితరులను సీఐ చరమంద రాజు ప్రత్యేకంగా అభినందించారు

## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



మెట్రో న్యూస్, సూర్యాపేట ప్రతినిధి: కోదాడ నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన, మెరుగైన ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శనివారం కోదాడలోని ప్రభుత్వ వైద్యశాలలో నూతనంగా నిర్మించిన ఇన్‌పేషెంట్ విభాగాన్ని స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా ఎస్పీ నరసింహలతో కలిసి కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు.

రూ. 26 కోట్లతో 100 పడకల స్థాయికి పెంపు

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా 30 పడకలుగా ఉన్న కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేశామని వెల్లడించారు. దీనికోసం ప్రభుత్వం రూ. 26 కోట్లు మంజూరు చేసిందని, నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఆసుపత్రి పునరుద్ధరణ పనులతో పాటు నూతనంగా నిర్మించిన ఎగ్జిస్టింగ్ బ్లాక్, ఇన్‌పేషెంట్ విభాగాలు పూర్తికావడంతో వెంటనే ప్రజల వినియోగార్థం అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు.

అన్ని రకాల సేవలు పునఃప్రారంభం

శనివారం నుంచే ఆసుపత్రిలో అన్ని రకాల ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి వచ్చినందున కోదాడతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు, రోగులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికీ మెరుగైన, నాణ్యమైన వైద్య సహాయం అందించి బాధ్యతాయుతంగా సేవలు అందించాలని వైద్యాధికారులకు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ, లక్ష్మారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పెండెం వెంకటరమణ, డీసీహెచ్ఎస్ వెంకటేశ్వర్లు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ, డాక్టర్ సుబ్బారావు, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఇతర వైద్యులు, ప్రజా ప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

### అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం

### రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కేవిఎల్




మెట్రో న్యూస్, (అక్టోబర్ 03)సూర్యాపేట ప్రతినిధి: యుద్ధం వలన మానవాళికి అంతులేని నష్టం జరుగుతుందని యుద్ధం వలన ప్రాణహానితోపాటు భవిష్యత్ తరాలు తీవ్రంగా దెబ్బతింటాయని అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి ప్రముఖ న్యాయవాది కె.వి.ఎల్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బ్రహ్మండపల్లి ప్రభాకర్ ఫంక్షన్ హాల్ లో జిల్లా నాలుగో మహాసభలో పాల్గొని మాట్లాడుతూ వ్యక్తి ఆలోచన మూలంగానే శాంతి గాని యుద్ధం గాని వస్తాయని, చెడు ఆలోచన అనేది ప్రపంచాన్ని వేరు చేస్తుందని ఆయన అన్నారు. సామ్రాజ్యవాదం కాంక్షతో అమెరికా వంటి దేశాలు ప్రపంచంలోని చిన్నచిన్న దేశాలను ఆక్రమించాలని చూస్తున్నాయని, తమ వ్యాపార విస్తరణ కోసం యూరప్ దేశాలు కూడా అమెరికాకు వంత పాడుతున్నాయని ఆయన అన్నారు. ఇరాన్ పై యుద్ధం వలన ఇరాన్ లో వేలాది మంది క్షతగాత్రులవడం, చిన్నారులు చనిపోవడం, అంగ వికలాంగులు కావటం జరిగిందని అన్నారు ఆహార పదార్థాల కొరత అవసరమైన నిత్యవసర మందులు లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, యుద్ధం మానవాళికి మంచిది కాదని ఆయన అన్నారు. సామ్రాజ్యవాదం నశించాలని, సామ్యవాదం వర్ధిల్లాలని, యుద్ధం వద్దు శాంతి ముద్దు, ఉగ్రవాదం మతోన్మాదం వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. మౌనంగా వుండే వారి వల్ల దేశానికి ఎటువంటి ప్రయోజనం లేదని మౌనంగా ఉండటం వల్ల అభివృద్ధి ఆగిపోతుందని, ఆలోచన లేని వ్యక్తులతో సమాజం బాగుపడదని అన్నారు. శాంతియుతంగా జీవిద్దాం ప్రగతివైపు పయనిద్దామని వారు అన్నారు . ప్రతి ఒక్కరు కూడా అమెరిక యొక్క యుద్ధకాంక్షకు వ్యతిరేకంగా గొంతు విప్పాలని, నిరుద్యోగం, నిరక్షరాస్యత, దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఆయన అన్నారు. మహాసభకు ముందు జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మహాసభ అధ్యక్షులు తొగిటి మురళి, బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్, పుట్టపాక అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో డాక్టర్ సమత, వై వెంకటేశ్వర్లు, మండారి డేవిడ్ కుమార్, గుడిపూడి వెంకటేశ్వరరావు, తలమల్ల హస్సేన్, నాతి సవీందర్ కుమార్, బొమ్మిడి లక్ష్మీనారాయణ, అనంతుల మల్లేశ్వరి, బూర వెంకటేశ్వర్లు, గుగులోతు రాజారాం, ఖమ్మంపాటి రాము, దంతాల రాంబాబు, ఎడెల్లి శ్రీకాంత్, గొడ్డలి నరసయ్య, తాళ్లపల్లి సత్యనారాయణ, దూలం నగేష్, దికొండ శ్రీనివాస్, పొన్నం రమేష్, గాలి రామకృష్ణ, నాతి లీలావతి, భూపాల్ ,బత్తుల నరసయ్య సారెడ్డి వెంకటరెడ్డి, చిలక రాజు శ్రీను, దాయం ఝాన్సీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ యువ నాయకుడు పఠాన్ హాఫీజ్ ఖాన్ కుటుంబాన్ని పరామర్శించిన హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి



మెట్రో న్యూస్ (అక్టోబర్ 3) మఠంపల్లి: మఠంపల్లి మండలంలోని రఘునాథపాలెం గ్రామానికి చెందిన మర్కస్ మస్జిద్ కమిటీ మాజీ అధ్యక్షుడు,బీఆర్ఎస్ యువ నాయకుడు పఠాన్ హాఫీజ్ ఖాన్ కుటుంబంలో ఇటీవల విషాదం చోటు చేసుకున్న సంఘటన తెలిసిందే.ఈ సందర్భంగా హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి శనివారం ఆయన స్వయంగా హాఫీజ్ ఖాన్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. హాఫీజ్ ఖాన్ భార్య షకీలా మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ పరామర్శ కార్యక్రమంలో హుజూర్ నగర్ మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి,నేరేడుచర్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, నియోజకవర్గ సీనియర్ నాయకులు డాక్టర్ కేఎల్ఎన్ రెడ్డి, మఠంపల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, నియోజకవర్గ నాయకులు చెన్నబోయిన సైదులు, పచ్చిపాల ఉపేందర్,గ్రామ సర్పంచ్ కంటెస్టెడ్ అభ్యర్థి, మర్కస్ మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్,సుల్తాన్ పూర్ తండ సర్పంచ్ హరిచంద్ర నాయక్,మండల నాయకులు కోటానాయక్, ఇరిగల వెంకటరెడ్డి, పరాశరం అయ్యప్ప, బేత శివారెడ్డి, వీరమల్ల సుందరయ్య, మిర్చి సుభాని, పిండిప్రోలు రామచంద్రయ్య, గువ్వల వీరయ్య, ఆవుల వెంకటయ్య, చిన్నపంగు రాజీవ్, బాలు నాయక్, గుండెపంగు సురేష్, మట్టపల్లి, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ బాటలో ప్రజల సమస్యలపై ఆరా

### 11వ వార్డు గంగాభవాని వీధిలో పర్యటించిన ప్రజాప్రతినిధులు.

మెట్రో న్యూస్ అచ్చంపేట (అక్టోబర్ 3):అచ్చంస్త్రపేట పట్టణంలోని 11వ వార్డు రాంనగర్ కాలనీ, గంగాభవాని వీధిలో బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా శనివారం టిపిసిసి ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రజల వద్దకు వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను ప్రజలు వారి దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సమస్యలను మున్సిపల్ కమిషనర్ మురళి దృష్టికి తీసుకెళ్లి తక్షణమే చర్యలు చేపట్టి పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశించారు.



కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, విద్యుత్ స్తంభాలు, మంచినీటి సౌకర్యం వంటి మౌలిక వసతులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చి భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, మాజీ అంతటి రజిత, మల్లేష్, మహమ్మద్ రఫీ, 11వ వార్డు మధునాగుల సంధ్య, చందు, కోఆప్షన్ సభ్యుడు, ఎంపీటీసీ రాములు, మద్దిమడుగు దేవస్థానం మాజీ చైర్మన్ విష్ణుమూర్తి, కాంగ్రెస్ యువజన నేత సాత్పాటి రవికుమార్, ఎం.డి. ఖాదర్, కాశన్న యాదవ్, గంగాభవాని కాలనీ అధ్యక్షుడు సునీల్ కుమార్ యాదవ్, రవికుమార్, వరదరాజు, శ్రీనివాస్, మేస్త్రి తిరుపతయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ కార్యకర్త ఎస్.వెంకటేష్ కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి



ఆత్మకూరు మండలం మెట్రో న్యూస్ ఆత్మకూరు మండల కేంద్రంలో వారం రోజులకి క్రిందట కత్తిపల్లి గ్రామంలో బిజెపి పార్టీ చెందిన కార్యకర్త ఎస్ వెంకటేష్ గుండె నొప్పితో మరణించిన విషయాన్ని తెలుసుకొని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి వారి కుటుంబానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు మీ కుటుంబానికి భారతీయ జనతా పార్టీ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు అశోక్ భూపాల్ ప్రధాన కార్యదర్శి శ్రీ రాఘవేందర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ అంజి ముదిరాజ్ జిందె శ్రీనివాసులు రచింతల శ్రీనివాస్ లక్ష్మీకాంత్ గోపాల్ రెడ్డి సంజీవ్ బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ..

పెట్రో న్యూస్ మహబూబ్‌నగర్: పాలమూరు ఏడీఈ కార్యాలయం వద్ద శనివారం ఉదయం 11 గంటలకు రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు ఏ డి ఈ గణేష్ తెలిపారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొనున్నట్లు ఏడిఈ తెలిపారు అన్నారు,ఈ కార్యక్రమంలో రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లను అందజేయనున్నారు. విద్యుత్ సరఫరా సమస్యల పరిష్కారానికి ఈ పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక మహిళా సమాఖ్య



మహబూబ్‌నగర్, అక్టోబర్ 3 (మెట్రో న్యూస్): మహిళల ఆత్మగౌరవం, ఐక్యతకు ప్రతీకగా నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని సద్వినియోగం,చేసుకోవాలని ప్రభుత్వవిప్,మహబూబ్‌నగర్,ఎమ్మెల్యే,యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. నగరంలోని ఎంప్లాయిస్ కాలనీ (48వ డివిజన్)లో ఎస్‌డీఎఫ్, ముడా, మున్సిపల్ నిధులు రూ.65 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని శనివారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలు సమావేశాలునిర్వహించుకునేందుకు గతంలో ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. భవనంలో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేశామని, త్వరలో కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. వచ్చే ఏడాది మరో అంతస్తు నిర్మించి మరింత మంది మహిళలకు ఉపయోగపడేలా విస్తరించే ఆలోచన ఉందన్నారు. మహిళా సంఘాల సమావేశాలతో పాటు పండుగలు, ఇతర సామూహిక కార్యక్రమాలను కూడాఇక్కడనిర్వహించుకోవచ్చని సూచించారు.నగర అభివృద్ధిపై మాట్లాడుతూ గత రెండున్నరేళ్లలో సుమారు రూ.100 కోట్లతో వివిధ కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టినట్లు తెలిపారు. నగర భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూ.603 కోట్లతో భూగర్భ డ్రైనేజీ (యూజీడీ) పనులు చేపట్టామని, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం రూ.220 కోట్లతో 14 ఓవర్‌హెడ్ ట్యాంకుల,నిర్మాణంకొనసాగుతోందని వెల్లడించారు. మహిళలకు గౌరవం, సామాజిక ఐక్యత, సాధికారతకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్‌రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, మైత్రి యాదయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సంజీవరెడ్డి, కార్పొరేటర్లు సువర్ణ కిషన్ నాయక్, గుమ్మడాల రాధా గోవర్ధన్ గౌడ్, సీబీ పూజిత, సల్మాన్, రఘు, తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

## వివాదాస్పద భూమికి ఇచ్చిన నాలా అనుమతులు రద్దు.



మెట్రో న్యూస్ అచ్చంపేట (అక్టోబర్ 3):నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని అచ్చంపేట శివారులో సర్వే నంబర్ 375లోని వివాదాస్పద వ్యవసాయ భూమికి అధికారులు జారీ చేసిన నాలా అనుమతి ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసింది.భూమిపై వారసుల మధ్య హక్కులు, విభజనకు సంబంధించిన వివాదం సివిల్ కోర్టులో కొనసాగుతున్న సమయంలోనే నాలా అనుమతులు మంజూరు చేయడాన్ని సవాలు చేస్తూ శ్రీమతి వి. సునందమ్మ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసును విచారించిన హైకోర్టు, సివిల్ హక్కులకు సంబంధించిన వివాదం తేలకముందే అధికారులు నాలా అనుమతి జారీ చేయడం సరైనది కాదని పేర్కొంటూ, 2019లో జారీ చేసిన ఇ3/1892/2016 నాలా అనుమతి ఉత్తర్వులను 15 సెప్టెంబర్ 2026న రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది.

ఈ తీర్పు ద్వారా భూ హక్కులు, సివిల్ వివాదాలు కొనసాగుతున్న సందర్భాల్లో అధికారులు నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాల్సిన అవసరం స్పష్టమైందని పలువురు పేర్కొంటున్నారు.

## సదగోడులో పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

### - పశుపోషకులు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి: పశువైద్యాధికారి ప్రవీణ్ కుమార్



మెట్రో న్యూస్:- (ఉప్పునుంతల,అక్టోబర్ 03)ఉప్పునుంతల మండలంలోని జప్తి సదగోడు గ్రామంలో పశుసంవర్ధక శాఖ, పశుగణనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువుల గర్భకోశ సంబంధిత వ్యాధుల నివారణ, చికిత్స కోసం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్సలు అందించారు.

ఈ సందర్భంగా పశువైద్యాధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మూగజీవాలకు గర్భకోశ సంబంధిత వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే వీబీజీ రాంజీ పథకం ద్వారా పశువులు, గొర్రెలు, మేకల షెడ్లు, పౌల్ట్రీ షెడ్లు, అజోలా ఫీడ్ యూనిట్ల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా తక్కువ వడ్డీ రేటుకు పాడి పశువుల పశు గ్రాసం, దాణా కొనుగోలుకు బ్యాంకుల నుంచి ఆర్థిక సహాయం పొందే అవకాశం ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గెలవమ్మ, సూపర్వైజర్ మురళీధర్ రెడ్డి,గోపాలమిత్రులు అంజయ్య, శ్రీనివాసులు, తిరుపతయ్య, వార్డు సభ్యులు, పాడి రైతులు పాల్గొన్నారు.

## అచ్చంపేట పట్టణం నగర్ రాం నగర్ కాలనీలో ఎమ్మెల్యే మార్నింగ్ వాక్.



మెట్రో న్యూస్ అచ్చంపేట (అక్టోబర్ 3):అచ్చంపేట పట్టణంలోని నగర్ రామ్ నగర్ కాలనీలో శనివారం మున్సిపల్ కమిషనర్ అధికారులు కాలనీ వాసులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పర్యటించారు.కాలనీవాసులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, రహదారులు, తాగునీరు, డ్రైనేజీ తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ప్రజలు తెలిపిన సమస్యలను సంబంధిత మున్సిపల్ అధికారులు కమిషనర్ వార్డ్ ఆఫీసర్ కి వెంటనే సమస్యను తెలియజేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు మున్సిపల్ అధికారులు, వార్డు సిబ్బంది, పాల్గొన్నారు.

## పాడి పశువుల గర్భశోక వ్యాధుల చికిత్స శిబిరం



వంగూరు మెట్రో న్యూస్ అక్టోబర్ 3 వంగూర్ మండలం పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో పాడి పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం వంగూర్ మండలం పశువైద్యాధికారి డాక్టర్ ఎలికంటి మల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎద్దుల చూడామణి మెనుగొండ లవ కుమార్ ,డిప్యూటీ సర్పంచ్ మరియు గంగ రాములు పంచాయతీ కార్యదర్శి ,వార్డు సభ్యులు మరియు పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు . ఈ శిబిరం పశుసంవర్ధక శాఖ మరియు పశుగణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించడం జరిగింది ఈ శిబిరంలో డాక్టర్ ఎలికంటి మల్లేష్ , శ్రీనివాసులు ,జె వివో లక్ష్మణ్, ఎల్ ఎస్ ఏ మురళీధర్ రెడ్డి ,గోపాలమిత్ర సూపర్వైజర్ మరియు గోపాల మిత్రులు నాగరాజు ,సైదయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతినగర్‌లో ఘనంగా కెవిపిఎస్ జెండా ఆవిష్కరణ

### దళితులపై వివక్ష నిర్మూలనకు నిరంతరం పోరాడతాం

అక్టోబర్ 3: మెట్రో న్యూస్: వడ్డేపల్లి మండలంవడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ లోమా లక్ష్మి కాంప్లెక్స్ ఎదుట కుల వివక్ష పోరాట సంఘం కెవిపిఎస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికిముఖ్యఅతిథిగా హాజరైన కెవిపిఎస్ వడ్డేపల్లి మండల అధ్యక్షుడు యువరాజ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఏ. పురంజ్యోతి మాట్లాడుతూ, సమాజంలో దళితులపై జరుగుతున్నఅంటరానితనం, కుల వివక్ష మరియు సామాజిక వర్గపక్షపాతాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు కేవీపీఎస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.



1998 అక్టోబర్ 2న ఆవిర్భవించిన కేవీపీఎస్ సంఘం నేటితో 29 సంవత్సరాలు పూర్తి చేసుకుని 30వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందని సగర్వంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఏ. వెంకటస్వామి, వడ్డేపల్లి మండల కార్యదర్శి సంజీవరాజు, ఐజ మండల అధ్యక్షుడు సుధాకర్, పలువురు రిక్షా కార్మికులు మరియు నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భూభారత్ రికార్డులే సాక్ష్యం

### ఎంబి కాంపౌండ్ లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

మెట్రో న్యూస్ జడ్చర్ల జడ్చర్ల ఎంబి మెడికల్ సెంటర్ కాంపౌండ్ లో ఉద్రిక్తత లు పతకస్థాయికి చేరిన వేల క్షేత్రస్థాయికి స్వయంగా చేరుకున్న బి ఆర్ ఎస్ నేతలు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాజీ మంత్రి లక్ష్మారెడ్డి నియోజకవర్గంలో సంచలనం సృష్టిస్తున్నాయి వందలాది సంవత్సరాల చరిత్ర ఉన్న మిషన్ భూములను ప్రైవేటు శక్తులు బలవంతంగా ఆక్రమించుకోవడానికి చూస్తున్నాయని అన్నారు

ఎంబి కాంపౌండ్ నుండి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లక్ష్మారెడ్డిల ముక్కు సూటి నిలదీతలు

భూభారతి పోర్టల్ లో పేరున్న ఈ దౌర్జన్యాలు ఏంటి

ప్రభుత్వ ఆఫీసియల్ భూభారతి పోర్టల్ లో ఇప్పటికీ ఎంబి మెడికల్ సెంటర్ వాళ్ళ వేరే స్పష్టంగా వస్తుందని ఓవైపు భూభారతి రికార్డులు నిజాలు చెప్పుతుంటే ఇంకోవైపు మీ రెవిన్యూ చట్టం ఆర్ ఓ ఆర్ పట్టాదార్ పాస్ బుక్కు కాసురా పహానిల్ ఎందుకు ప్రతి వందలాది సంవత్సరాల దశాబ్దాల నుండి ఎంబి భూమి అన్నప్పుడు ఎంబి చేతులో ఉండవలసిన భూమి ప్రవేట్ వ్యక్తుల చేతిలోనికి ఎలా పోతుంది రేవంత్ రెడ్డి మాట్లాడేది ఒకటి చేసేది ఒకటిగా



ఉంది ప్రతిచోట భూకబ్జాలు నడుస్తున్నాయి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా ధ్వజమెత్తారు

రాజ్యాంగం ఆర్టికల్25 మంట కలిసిందా

ఇక్కడ ఎంతోమంది పూర్వీకుల సమాధులు ఉన్నాయి చర్చి ఉన్నది ఇది కేవలం ఒక రియల్ ఎస్టేట్ సబ్జెక్టు కాదు బ్యాంకు వేలం కొనుగోలు టెక్నికల్ గా ఇక్కడ వేలాది మంది క్రైస్తవ సోదరుల మనోభావాలు సంబంధించిన సెంటిమెంటు సబ్జెక్టు అని స్వయంగా ఈ ఆసుపత్రిలో జన్మించిన డాక్టర్ లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు కోర్టులో ఆపిల్ పెండింగ్లో ఉన్నప్పటికీ లోకల్ పోలీసులు వితండవాదంతో ప్రైవేటు వ్యక్తులకు ప్రొటెక్షన్ ఇస్తూ బలవంతంగా బిల్డింగును ధ్వంసం చేయడం ఒత్తిడి తేవడం రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్25 మత స్వేచ్ఛను పూర్తిగా కాలరాయడమేనని నేతలు మండిపడ్డారు

బి ఆర్ ఎస్ పోరాటం పేదల పక్షా నే నిలకడ

బాధిత నివాసితుల వెనుక ఎవరు లేరని అహంకారంతో రాజ్యం వివరిస్తుందని కానీ పేద వర్గాలకు చెందిన భూమి మతపరమైన విశ్వాసుల గౌరవం కోసం బి ఆర్ ఎస్ ఆది నాయకత్వం చివరి శ్వాస వరకు పోరాడుతుందని ఎంబి భూముల సంరక్షణ కోసం డాక్టర్ లక్ష్మారెడ్డి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజీవ్ సాగర్ లతో కూడిన బి ఆర్ ఎస్ సీనియర్ బృందం ఈ సమస్య పరిష్కారమయ్యే దాకా క్షేత్రస్థాయిలో ఉండి పోరాడుతుందని లైవ్ వేదిక ద్వారా స్పష్టం చేశారు

## జర్నలిస్టుల పాదయాత్రకు అనుమతి ఇవ్వాలి

### పోలీస్ బందోబస్తు కల్పించాలని ఎస్పీ జానకికి వినతి,

### సానుకూలంగా స్పందించిన జిల్లా ఎస్పీ

మెట్రో న్యూస్, మహబూబ్‌నగర్:పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఈనెల10న,నిర్వహించనున్న 'పాలమూరు టు ప్రజాభవన్' పాదయాత్రకు అనుమతి ఇవ్వడంతో పాటు పోలీస్ రక్షణ కల్పించాలని కోరుతూ జర్నలిస్టుల ప్రతినిధులు జిల్లా ఎస్పీ డి.జానకికి వినతిపత్రం సమర్పించారు.బీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలోనిర్వహించనున్న పాదయాత్రకు సంబంధించి శనివారం ఎస్పీ కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంగళగిరి యాదగిరి, జిల్లా కార్యదర్శి మొలకలపల్లి గోపాల్ మహారాజ్, జాతీయ కమిటీ సభ్యులు పసుపుల శ్రీనివాస్, ఎం.డి. మోయజ్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి లింగగళ్ల నర్సింహులు కలిసి ఎస్పీకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మంగళగిరి యాదగిరి మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా జర్నలిజం రంగంలో పనిచేస్తున్న పలువురు వర్కింగ్ జర్నలిస్టులకు ఇప్పటికీ సొంత ఇళ్లు లేవని తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం పాదయాత్ర చేపడుతున్నట్లు,వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి పాలమూరు జర్నలిస్టుల సమస్యను తీసుకెళ్లడమే పాదయాత్ర ప్రధాన ఉద్దేశమని తెలిపారు.పాదయాత్రనుప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా నిర్వహిస్తామని పేర్కొంటూ పోలీసు శాఖ సహకారం, రక్షణ కల్పించాలని ఎస్పీని కోరారు. నగర ప్రజలు, మేధావులు,ప్రజాసంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకుల మద్దతు కోరుతున్నట్లు తెలిపారు.జాతీయ కమిటీ సభ్యుడు పసుపుల శ్రీనివాస్ మాట్లాడుతూ..జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇళ్ల సమస్యతో పాటు ఆరోగ్య, ఆర్థిక ఇబ్బందులను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. అనేక సంవత్సరాలుగా యూనియన్ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నాలు చేస్తున్నామని, ఈ పాదయాత్ర ద్వారా ప్రభుత్వ పెద్దల దృష్టికి సమస్యను తీసుకెళ్లాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఇళ్లు పొందిన వారు, ఇంకా ఇళ్లు రాని జర్నలిస్టుల వివరాలపై ఆరా తీశారు. పాదయాత్రకు సంబంధించిన వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు.

# ఘనంగా ముగిసిన ఇర్ఫాన్ దర్గా ఉర్సు ఉత్సవాలు









మెట్రో న్యూస్ సంగారెడ్డి బ్యూరో:సంగారెడ్డి పట్టణ శివారులోని ఇర్ఫాని దర్గా 24వ ఉర్సు ఉత్సవాలు ఘనంగా ముగిసాయి. దర్గాలో దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు దీపాలు వెలిగించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం నిర్వహించిన కవ్వాలి కార్యక్రమం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఉర్సు ఉత్సవాల్లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దర్గాలకు మతాలకు అతీతంగా వస్తారని చెప్పారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ అహ్మద్, కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్ కుమార్, ఇర్ఫాన్ దర్గా నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం

మెట్రో న్యూస్ / అమీన్పూర్ జిహెచ్ఎంసి బీరంగూడ డివిజన్‌లోని పలు కాలనీల్లో నెలకొన్న మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ మాజీ ఎంపీపీ దేవానంద్ శనివారం శేరిలింగంపల్లి జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ (ఐఏఎస్)ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ మాట్లాడుతూ.. బీరంగూడ పరిధిలోని పలు ప్రధాన కాలనీల్లో అంతర్గత రోడ్లు పూర్తిగా గుంతలమయమై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు రోడ్లపైకి చేరుతోందని, వర్షాలు పడిన సమయంలో కాలనీలు జలమయమై దోమల బెడదతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రివేళల్లో స్థానికులు మహిళలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు కాలనీలలో తక్షణమే తాగునీటి సరఫరా పారిశుద్ధ్య పనులను కూడా మెరుగుపరచాలని కోరారు అనంతరం ఈ సమస్యలపై జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ సానుకూలంగా స్పందించారు. బీరంగూడ పరిధిలోని సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి యుద్ధప్రాతిపదికన రోడ్ల మరమ్మతులు డ్రైనేజీ పనులు వీధి దీపాల ఏర్పాటును పూర్తి చేసి కాలనీ వాసులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రముఖ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

మెట్రోన్యూస్,రేగోడు:- ప్రాథమిక పాఠశాలలో చదివే సుమారు 150 మంది విద్యార్థిని విద్యార్థులకు స్టీలు ప్లేట్లు, గ్లాసులను హనుమకొండ స్వాతి శ్రీనివాస్ గార్ల సహాయంతో పంపిణీ చేసారు.రేగోడు ప్రాథమిక పాఠశాలలో 2008 డీఎస్సీ కాంట్రాక్టు టీచర్ గా నియమితులైన లక్ష్మీ మేడం వాళ్ల తమ్ముడు వారి కుటుంబ సభ్యులు కలిసి రేగోడు ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనూష మాట్లాడుతూ బడుగు బలహీన మధ్యతరగతి పిల్లలు చదివే పాఠశాల విద్యార్థులకు గొప్ప మనసుతో సహాయం చేయడం సంతోషం అని, ప్లాస్టిక్ ప్లేట్లు,గ్లాసులు వాడడం వల్ల పర్యావరణ దెబ్బతింటుంది. కాబట్టి స్టీల్ ప్లేట్లు స్టీలు గ్లాసులు వాడడం వల్ల



విద్యార్థుల ఆరోగ్యం బాగుంటుంది అని అన్నారు. ఎంత గొప్ప మనసుతో సహాయం చేసిన శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు రేగోడు ప్రాథమిక పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. కార్యక్రమంలో భాగంగా శ్రీమతి స్వాతి శ్రీనివాసులకు పాఠశాల తరఫున శాలువాతో ఘనంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో రేగోడు మండల విద్యాధికారి గురునాథ్, ఉన్నత పాఠశాల రేగోడు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సుశీల, గజవాడ ఇన్చార్జి కాంప్లెక్స్ హెచ్ఎం వెంకట్, అకాడమిక్ ప్యానెల్ ఇన్స్ట్రక్షన్ టీమ్ మెంబర్ అంజిబాబు, పాఠశాల బృందం పూజ, స్రవంతి, చంద్రకళ, ఉన్నత పాఠశాల జూనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్ ఎంఆర్పి సిబ్బంది సిద్దు పాల్గొన్నారు.




# ఇందిరా నగర్ లోపిచ్చి మొక్కల తొలగింపు.

**చదును చేయించిన కౌన్సిలర్.**

మెట్రో న్యూస్ జోగిపేట్. అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ మరి అరుణకుమారి సిసి రోడ్ ఇరు వైపులా చెట్లను తొలగించి భూమిని చెదను చేయించారు. ఎన్నో రోజులుగా పేరుకుపోయిన ఈ సమస్య పిచ్చి మొక్కలతో విష సర్పాలు సంచరిస్తున్నాయని అందులో భాగంగా వాటర్ ట్యాంక్ ఏరియాలం దాకారంగా ఉందని కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లగానే ఆమె స్పందించి మున్సిపల్ సిబ్బందితో పిచ్చి మొక్కలను పేరుకుపోయిన చెట్లను తొలగించి అక్కడ మున్సిపల్ సిబ్బందితో లైట్ లైట్ కూడావేయించారు. దీంతో సమస్య తీరిపోయిందని కాలనీవాసులు ఆమెకు కృతజ్ఞతలుతెలిపారు.

# కొండాపూర్ మండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల సి మోహన్

మెట్రో న్యూస్..



కొండాపూర్ మండల కేంద్రంలో శనివారం ఎమ్మార్పీఎస్ సమావేశం నిర్వహించిన మండల అధ్యక్షుడు సి మోహన్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ కమిటీ వెయ్యాలన్నారు దీనికి ప్రతి గ్రామం నుంచి అందరూ సహకరించాలని కోరారు ఇప్పటివరకు కొండాపూర్ మండలంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు లేకపోవడం గ్రామాల్లో గ్రామ కమిటీ లేపుటైపోయాయి రామగుండం వేసుకొని మన హక్కుల కోసం పోరాటం చేయాలని వారు కోరారు కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ శ్రీనివాస్ రామారావు శ్రీనివాస్ సంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ బుచ్చంద్ర మాదిగ సబ్ అధ్యక్షుడు దేవరంపల్లి అశోక్ జిల్లా ప్రవీణ్ జార్జి డప్పు అశోక్ సామ్రాట్ గోవర్ధన్ ఉపాధ్యక్షుడు రమేష్ కార్యదర్శి రాజు సహాయ కార్యదర్శి సతీష వివిధ గ్రామాల నుండి ఎమ్మార్పీఎస్ మాదిగ పాల్గొనడం జరిగింది

# రాయికోడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా పట్లోల కేదార్ నాథ్ పాటిల్



మెట్రో న్యూస్ రాయికోడ్:మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,రాయికోడ్,మునిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్,యంపిటిసి, సర్పంచిగా గ్రామ ప్రజలకు సేవ చేసిన అనుభవం,పార్టీ కష్టాల్లో ఉన్న పార్టీకి పట్టుకొని ఉండి,మండలంలో పార్టీకి సానుభూతి పెరిగేలా అహర్నిశలు కృషి చేసిన పట్లోల కేదార్ నాథ్ పాటిల్ పార్టీకి చేసిన కృషికి,సేవలకు గాను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆయనను రాయికోడ్ మండల పార్టీ అధ్యక్షునిగా నియామకం చేశారు. ఈసందర్భంగా శనివారం రాష్ట్ర వైద్యాఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మీద నమ్మకంతో అప్పగించిన భాద్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానన్నారు. మంత్రి ఆశీస్సులతో మండలంలోని అన్ని గ్రామాల నాయకులను కలుపుకుని పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. నామీద నమ్మంతో ఈ పదవిని అప్పగించిన మంత్రికి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వరి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



మెట్రో న్యూస్ కొల్చారం: మండలం వరిగుంతం గ్రామ పరిధిలోని వరి పొలాలను కృషి విజ్ఞాన కేంద్రం, తునికి శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు శనివారం సందర్శించి పంట పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా వరి పంటలో ఉల్లికోడు (వైట్ బ్యాక్డ్ ప్లాంట్ హాపర్/ఉల్లికోడు), ఆకు ముడత పురుగు ఉద్ధృతి ఉన్నట్లు గుర్తించారు. కృషి విజ్ఞాన కేంద్రం తునికి సీనియర్ శాస్త్రవేత్త, కార్యక్రమ సమన్వయకర్త రవి కుమార్ మాట్లాడుతూ ఉల్లికోడు ఆశించిన వరి మొక్కల్లో సిల్వర్ షూట్ (వెండి రంగులో గొట్టంలా మారిన ఆకు తొడిమ) లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ఉల్లికోడు ఆశించిన పిలకల్లో సాధారణంగా గింజలతో కూడిన కంకులు ఏర్పడవని, మొక్కల ఎదుగుదల మందగించి పిలకలు సరిగా ఏర్పడవని వివరించారు. ఆకులు ముడుచుకోవడం, వాడిపోవడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయని తెలిపారు.

అదేవిధంగా ఆకు ముడత పురుగు ఆశించిన మొక్కల్లో పురుగులు ఆకులను పోగులుగా చుట్టుకుని లోపలి భాగాన్ని గీకి తినడం వల్ల ఆకులపై తెల్లటి చారలు ఏర్పడతాయని చెప్పారు. దీనివల్ల కిరణజన్య సంయోగక్రియ (ఫోటోసింథసిస్) తగ్గి మొక్కల ఎదుగుదలపై ప్రభావం చూపుతుందని తెలిపారు. పురుగు నివారణకు కార్బోసల్ఫాన్ 25 శాతం ఇ.సి. 300--400 మిల్లీలీటర్లు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 60--80 మిల్లీలీటర్లను ఎకరానికి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. మందులను వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన విధంగా, లేబుల్‌పై పేర్కొన్న మోతాదులోనే ఉపయోగించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నర్సిములు, వైస్ చైర్మన్ గోవర్ధన్, సీతారామ్ తండా సర్పంచ్ మోహన్ సింగ్, వ్యవసాయ విస్తరణ అధికారులు అమృత్, శ్రీనివాస్, నర్సిములు, బాలయ్యతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు




వరంగల్, అక్టోబర్ 3:క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. రిజిస్ట్రేషన్ లేకుండా నిర్వహించే ఆసుపత్రులు, క్లినిక్స్, డయాగ్నస్టిక్ కేంద్రాలపై నోటీసులు జారీ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్‌లో శనివారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్ జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ రిజిస్ట్రేషన్లు, రెన్యువల్స్, నిబంధనల అమలుపై డీఎంహెచ్‌ఓ డాక్టర్ బి. రాజా రెడ్డి నివేదిక సమర్పించారు.కొత్త రిజిస్ట్రేషన్, రెన్యువల్ కోసం వచ్చిన దరఖాస్తులను కమిటీ పరిశీలించింది. నిబంధనలు పాటిస్తున్న సంస్థలకు అనుమతులు మంజూరు చేయగా, ఫైర్ సేఫ్టీ తదితర అంశాల్లో లోపాలు ఉన్న సంస్థలకు వాటిని సరిచేసుకునేందుకు అవకాశం కల్పించాలని నిర్ణయించారు.ఆసుపత్రులు, క్లినిక్స్‌లో వైద్యులు, సిబ్బంది, రిజిస్ట్రేషన్ వివరాలు, అందించే వైద్య సేవలు, ఫీజుల వివరాలను రోగులకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని అధికారులు సూచించారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, రికార్డుల నిర్వహణ, ఫైర్ సేఫ్టీ తదితర నిబంధనలను కూడా తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.సమావేశంలో అడిషనల్ కలెక్టర్ వై.వి. గణేష్, డీసీపీ కవిత, డీఎంహెచ్‌ఓ డాక్టర్ బి. రాజా రెడ్డి, ఐఎంఏ ప్రతినిధి డాక్టర్ వెంకటస్వామి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ రాజమౌళి, ఫైర్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురంలో 250 మెట్రిక్ టన్నుల గోడౌన్ ప్రారంభం

**లితీగరాజుపల్లిలో రూ.30 లక్షలతో ఫుడ్ గ్రెయిన్ స్టోరేజ్ గోదాం నిర్మాణానికి శంకుస్థాపన**

**సహకార సంఘాల సేవలను సభ్యులు సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



సంగెం, అక్టోబర్ 3:సంగెం మండలంలో సహకార సంఘాలు, మహిళా సంఘాలకు అవసరమైన మౌలిక వసతులను మరింత బలోపేతం చేసే దిశగా శనివారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా రామచంద్రపురం గ్రామంలో ఎఫ్ఎస్‌సీఎస్ కాపులకనపర్తి సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన 250 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోడౌన్‌ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ సొసైటీ పాలక మండలి సభ్యులు చక్కగా పనిచేస్తున్నారని అభినందించారు. సొసైటీ ద్వారా సభ్యులకు అందుబాటులో ఉన్న వివిధ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సహకార సంఘాల ద్వారా సభ్యుల ఆర్థిక అభివృద్ధికి మరింతగా కృషి చేయాలని కోరారు.మహిళలకు ఉపాధి, అదనపు ఆదాయ అవకాశాలు కల్పించే ఉద్దేశంతో పాల ఉత్పత్తి, పాల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు, సొసైటీ సభ్యులు ఈ సదుపాయాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో సహకార రంగం అభివృద్ధికి, వివిధ కార్యక్రమాల అమలుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అందిస్తున్న సహకారం, ప్రోత్సాహాన్ని ఎమ్మెల్యే అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులకు, సభ్యులకు అందుతున్న సేవలను మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నూతనంగా నిర్మించిన గోడౌన్‌ను రైతులు, సొసైటీ సభ్యులు సద్వినియోగం చేసుకుని తమ వ్యవసాయ ఉత్పత్తులను భద్రపరుచుకోవాలని సూచించారు. సహకార సంఘాల బలోపేతానికి పాలక మండలి సభ్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు.అనంతరం సంగెం మండలం తీగరాజుపల్లి గ్రామంలో ూజు-ూా, ఐ=ఐూ, మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఎదీ-+ =ూవీ + గ్రాంట్ ద్వారా రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఫుడ్ గ్రెయిన్ స్టోరేజ్ గోదాం నిర్మాణానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శంకుస్థాపన చేశారు. కార్యక్రమాల్లో జిల్లా సహకార అధికారి నీరజ (ఐజూ), జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్ (ఐూూ),సంగెం తహసిల్దార్ రాజకుమార్, మండల అభివృద్ధి అధికారి రమేష్ (వీూఐూ), ూజు-ూా, ఐ=ఐూ అధికారులు, మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు, సొసైటీ పాలక మండలి సభ్యులు, సిబ్బంది, రైతులు, సొసైటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి





**ప్రతి విద్యార్థి మంచిగా చదవాలి**

**ఆటలు ఆడాలి..అన్ని రంగాల్లో రాణించాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ వద్ద మహాత్మా జ్యోతి బాపూలే విద్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**

**ఆహార పదార్థాలు, కూరగాయలు,**

**విద్యాలయం ఆవరణ పరిశీలన**

మెట్రో న్యూస్ రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ -3ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని.. తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మహాత్మా జ్యోతి బాపూలే విద్యాలయాన్ని శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని స్టోర్ రూమ్ లో బియ్యం, కూరగాయలు, పండ్లు, నెయ్యి నాణ్యత, గడువు తేదీని తనిఖీ చేశారు. మెనూ చార్ట్ పరిశీలించి.. ఏ ఏ ఆహార పదార్థాలు సిద్ధం చేస్తున్నారో పరిశీలించారు. ఈ రోజు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించారా అని ఆరా తీశారు. నెలలో నాలుగు సార్లు చికెన్, రెండు సార్లు మటన్, ప్రతి రోజూ గుడ్డు ఇస్తున్నారా అడిగి తెలుసుకున్నారు. ఆర్ఓ ప్లాంట్ ను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకొని.. దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ప్రవేశానికి చాలా మంది పోటీ పడతారని, మంచి అవకాశం వచ్చిందని, వినియోగించు కోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, దీనిని పరిశీలించేందుకు ప్రతి రెసిడెన్షియల్ విద్యాలయాల్లో తనిఖీ కోసం ఒక మండల స్థాయి అధికారులను కేటాయించామని వివరించారు. వారు విద్యాలయం తనిఖీ చేసి.. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తారని పేర్కొన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, దీంతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.తరగతి గదులు, వసతి గదులు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, విలువైన సమయాన్ని వృథా చేయవద్దని సూచించారు. విద్యార్థులు రోజూ ఆటలు ఆడాలని.. సంగీతం, డ్యాన్స్ నచ్చిన విభాగంలో ఉండాలని సూచించారు.మంచిగా చదివి తమ ప్రాంత విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలవాలని ఆకాక్షించారు. విద్యార్థులు వివిధ వృత్తులు, ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు.

## గంజాయి సేవిస్తున్న ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు: - ఎస్సై పోచంపల్లి సతీష్




చిట్యాల అక్టోబర్ 3 మెట్రో ఈవీనింగ్ న్యూస్ చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని జూకల్ శివారులో గంజాయి సేవిస్తున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిపై చట్టరీత్యా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పోచంపల్లి సతీష్ తెలిపారు చిట్యాల పోలీస్ స్టేషన్ ఎస్సై 2 పి. ఓంపాల్ కి జూకల్ శివారులోని కెనాల్ సమీపంలో గల ఖాళీ ప్రదేశంలో కొంతమంది గంజాయి సేవిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నారని విశ్వసనీయ సమాచారం తో పోలీస్ సిబ్బంది లతో కలిసి ఉదయం 10:00 గంటల ప్రాంతంలో సంఘటనా స్థలానికి చేరుకోగా, పోలీసులను చూసి మ్యాదరి ప్రశాంత్ చెల్లెలిగా,దూడపాక ప్రకాశ్ చల్లగరిగా, బైస బన్నీ చల్లగరిగా కుంచం బన్నీ చల్లగరిగా పసరగొండ సంజయ్ రాజ్ ముచినిపర్తి పారిపోవడానికి ప్రయత్నించిన ఐదుగురు వ్యక్తులను వెంబడించి అదుపులోకి తీసుకున్నారు.వైద్య నివేదిక మరియు సమర్పించిన నివేదిక ఆధారంగా నిందితులపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నవోదు చేసినట్టు ఎస్సై సతీష్ తెలిపారు ఈ కేసుపై తదుపరి దర్యాప్తును వేగవంతం చేశామని, మండలంలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా లేదా విక్రయాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై పోచంపల్లి సతీష్ హెచ్చరించారు.

## బీజేవైఎం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పెండ్యాల గణేష్



మెట్రో న్యూస్ రాయపర్తి అక్టోబర్ 03రాయపర్తి మండల కేంద్రానికి చెందిన పెండ్యాల గణేష్ను భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్‌లో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా చురుగ్గా పనిచేసిన తాను, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అనేక కార్యక్రమాల్లో భాగస్వామ్యమయ్యానని తెలిపారు. అనంతరం బీజేవైఎం వరంగల్ జిల్లా అధికార ప్రతినిధిగా కూడా బాధ్యతలు నిర్వహించానని పేర్కొన్నారు.తాజాగా తనకు అప్పగించిన జనగామ జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని గణేష్ అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, వారి తరపున ప్రజా ఉద్యమాల్లో ముందుండి పనిచేస్తానని తెలిపారు. యువతకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను నాయకత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు.తన నియామకానికి సహకరించిన బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ్ రమేష్, బీజేవైఎం జనగామ జిల్లా అధ్యక్షులు ఎల్లవేళ్ల హరీష్, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ లేగ మోహన్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి, రాయపర్తి మండల అధ్యక్షులు నూనె అనిల్, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చింతకింది సంతోష్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రావణ్తో పాటు బీజేపీ జిల్లా నాయకులు, పాలకుర్తి నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలకు గణేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మొదటిసారిగా జాతీయస్థాయి వెడ్డింగ్ ఫోటోగ్రఫీ అవార్డు పొందిన లక్కాకుల శ్రీనివాస్



వీణవంక అక్టోబర్ : 03 మెట్రో న్యూస్ : మండలకేంద్రం లోని హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన లక్కాకుల శ్రీనివాస్ కు సిగ్మా అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ వారు నిర్వహించిన ఇండియన్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ కాంటెస్ట్ లో సాప్ హెచ్ ఏం రిబ్బన్ అవార్డు అలాగే వెయ్యి రూపాయల నగదు బహుమతి అందుకోవడం జరిగింది. హైదరాబాదులో జరిగిన బహుమతి ప్రధానోత్సవం లో భాగంగా సాప్ ఫౌండర్ ఎం సి శేఖర్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం జరిగింది.గత 16 సంవత్సరాలుగా వెడ్డింగ్ ఫోటోగ్రఫీ రంగంలో అనుభవం కలిగిన శ్రీనివాస్ వీణవంక మండల స్థాయిని జాతీయ స్థాయి వరకు చేర్చినందుకు గాను వీణవంక మండల ఫొటో గ్రాఫర్ ప్రెసిడెంట్ సంగెం మోహన్ పలు ఫొటో గ్రాఫర్స్ అభినందనలు వ్యక్తం చేశారు. హిమ్మత్ నగర్ గ్రామవాసి జాతీయస్థాయిలో అవార్డు తీసుకున్న నిర్ణయం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నిర్వాహవులకు తమ కుటుంబ సభ్యులకు తనకు సహకరించిన మిత్రులకు , పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రెండు లక్షల 50 వేల ఎల్ఓసి చెక్ అందజేత



పెగడపల్లి అక్టోబర్ 03, (మెట్రో న్యూస్) : రెండు లక్షల 50 వేల ఎల్ఓసి చెక్ ను మాజీ సర్పంచ్ సతీమణి లక్ష్మీ కి మంజూరు చేశారు. శనివారం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని ఏడు మోటలపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఇరవేణి రాజమల్లు, సతీమణి ఈరవేణి లక్ష్మి కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కడారి తిరుపతి, కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి రెండు లక్షల 50 వేల చెక్కును మంజూరు చేశారు. ఆ చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కడారి తిరుపతి, పెగడపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బుర్ర రాములు గౌడ్ ఏడు మోటలపల్లి సర్పంచ్ మ్యాక శ్రీవాణి సుధాకర్ రెడ్డి సర్పంచులు సంధి రాజమణి మల్లారెడ్డి, బండారి మనమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ అజ్మీర రజిత కుమార్ నాయక్ పెంజర్ల మహేష్ సలిందుల రవి ఈరవేణి రమేష్ చిలువేరి శ్రీనివాస్ మేక అనంతరెడ్డి ఓరుగల కొమరయ్య ఉమ్మెత్తుల పాపిరెడ్డి పాల్గొన్నారు.

# అమిత్ షా పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

### సమావేశంలో భద్రతా చర్యలపై సీపీ గౌష్ ఆలం సమీక్ష



కరీంనగర్, బ్యూరో మెట్రో న్యూస్ కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ అమిత్ షా అక్టోబర్ ఆదివారం కరీంనగర్‌లోని ప్రతిమ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో నిర్వహించనున్న సిల్వర్ జూబ్లీ వేడుకలకు హాజరుకానున్న నేపథ్యంలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ సమావేశం నిర్వహించారు.

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కేంద్ర హోంశాఖ మంత్రి పర్యటనకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. పర్యటనలో భాగంగా నిర్వహించనున్న కార్యక్రమాల ప్రదేశాలు, హెలిప్యాడ్, సభా వేదిక, పార్కింగ్ ప్రాంతాలు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.

భద్రతా విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని, ప్రతి అంశాన్ని ముందుగానే సమగ్రంగా పరిశీలించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని సీపీ గౌష్ ఆలం సూచించారు.

అక్టోబర్ 4న ప్రతిమ మెడికల్ కాలేజీ సిల్వర్ జూబ్లీ కార్యక్రమంతో పాటు ప్రతిమ డీమ్డ్ యూనివర్సిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, సిల్వర్ జూబ్లీ పైలాన్ ఆవిష్కరణ, ఫోటో ఎగ్జిబిషన్, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నట్లు సమాచారం. సమావేశంలో పోలీసు శాఖకు చెందిన ఉన్నతాధికారులు, వివిధ విభాగాల అధికారులు, ప్రతిమ మెడికల్ సైన్సెస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## PRTU TS పగ్గాలు మళ్లీ కృష్ణమూర్తి, శ్రీనివాస్‌కే పెద్దపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఘన విజయం




మెట్రో న్యూస్ పెద్దపల్లి బ్యూరో. పెద్దపల్లిప్రాఖ్యా జిల్లా శాఖకు నూతన కార్యవర్గం కొలువుదీరింది. రాబోయే రెండేళ్ల కాలానికి నిర్వహించిన ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా గండు కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా కానుగంటి శ్రీనివాస్ ఘన విజయం సాధించారు. ప్రత్యర్థులపై ఆధిక్యత సాధించిన వీరిద్దరూ గతంలోనూ ఇదే బాధ్యతలను నిర్వర్తించిన విషయం తెలిసిందే. ఎన్నికలకు ముందు నిర్వహించిన జిల్లా సర్వసభ్య సమావేశంలో ప్రాఖ్యా రాష్ట్ర అధ్యక్షుడు పుల్గం దామోదర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో అతిపెద్ద ఉపాధ్యాయ సంఘంగా ప్రాఖ్యా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. త్వరలో పీఆర్సీ సాధనకు చర్యలు తీసుకుంటామని, వచ్చే వేసవిలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు సంబంధించిన షెడ్యూల్ వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. పెద్దపల్లి జిల్లా కార్యకర్తలు సంఘం పట్ల ఐక్యతతో వ్యవహరించడం అభినందనీయమని, గత కార్యవర్గం తన బాధ్యతలను విజయవంతంగా పూర్తి చేసిందని పేర్కొన్నారు. అనంతరం ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. జగిత్యాల జిల్లా అధ్యక్షుడు అమర్నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆనందరావు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవీందర్‌రెడ్డి, శ్రీహరి, మహేందర్, ఉపేందర్‌రెడ్డితో పాటు రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు పలువురు అభినందనలు తెలిపారు.

## అంబేద్కర్ క్లబ్ బలోపేతానికి కృషి చేయాలి: మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్



కరీంనగర్ నగరంలోని రెండవ డివిజన్ పరిధిలోని తీగలగుట్టపల్లిలో నూతనంగా ఎన్నికైన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ క్లబ్ కార్యవర్గ సభ్యులు శనివారం మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, సంఘం సర్వతోముఖాభివృద్ధికి, బలోపేతానికి సభ్యులంతా ఐక్యతతో కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. నూతన కార్యవర్గ వివరాలు:గౌరవ అధ్యక్షులు: జంగపల్లి మల్లయ్య (మాజీ సర్పంచ్)అధ్యక్షులు: నెరువట్ల శ్రావణ్ కుమార్ ఉపాధ్యక్షులు: గసికంటి హరి దర్శన్ ప్రధాన కార్యదర్శి: సుంకే రామకృష్ణ కోశాధికారి: కనకం కుమార స్వామి

జాయింట్ సెక్రటరీ: కొంకటి ప్రవీణ్ కుమార్సంయుక్త కార్యదర్శి: కోలాపురి సంజీవ్ప్రచార కార్యదర్శి: జకినపల్లి అజయ్ఆఫీస్ ఇంచార్జి ఆరెపల్లి సిద్ధార్థఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొమ్ము భూమన్న తదితరులు పాల్గొన్నారు.

# వేటగాళ్లపై ఉక్కుపాదం.. వన్యప్రాణుల రక్షణకు ప్రత్యేక చర్యలు




మెట్రో న్యూస్పెద్దపల్లి: వన్యప్రాణుల సంరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని పెద్దపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి. సతీష్ కుమార్ కోరారు. వన్యప్రాణుల వారోత్సవాల్లో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో శనివారం పెద్దపల్లి మండలం కుర్మపల్లి గ్రామంలో అటవీ, పోలీస్ శాఖల సిబ్బంది సంయుక్తంగా కార్డాన్ సెర్చ్, రైడ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో వన్యప్రాణుల వేటకు వినియోగించే వలలు, క్లచ్ వైర్లు, జాలీలు, ఉచ్చులు, కత్తులు, ఇనుప కేజులు, నైలాన్ తాళ్లు, బైండింగ్ వైర్లు తదితర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గ్రామస్తులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అటవీ సంపద, వన్యప్రాణుల పరిరక్షణపై అధికారులు వివరించారు. అడవులను ధ్వంసం చేయడం, వన్యప్రాణులను వేటాడటం చట్టవిరుద్ధమని, అక్రమ వేటకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎఫ్ఆర్ఓ సతీష్ కుమార్ హెచ్చరించారు. వన్యప్రాణుల సంరక్షణకు ప్రజలు అటవీ శాఖకు సహకరించాలని కోరారు. అనంతరం బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయ పరిసరాల్లో అటవీ సిబ్బంది శుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మంథని అటవీ క్షేత్ర అధికారి ఎం. వినయ్ నాయక్, డిప్యూటీ రేంజ్ అధికారులు పి. దేవదాస్, ఎన్. రమేష్, జే. తిరుపతి, సెక్షన్ అధికారులు జి. కొమురయ్య, ఎస్‌డీ. రహమతుల్లా, ఎం. నరసయ్య, హెచ్. మంగీలాల్, ఎండీ. అమీరుద్దీన్, రవి, ముదస్సర్ షా, బీట్ అధికారులు జి. రామ్మూర్తి, ఎస్. మెగరాజ్, పవన్, ప్రదీప్, తిరుపతి, మాధురి, రంజిత్, శ్రీకాంత్, అక్తర్ పాషా, రామ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల హాజరు శాతం పెంపునకు అల్పాహార పథకం

### సప్తగిరి కాలనీ ప్రాథమిక పాఠశాలలో ప్రారంభించిన కార్పొరేటర్ రమాదేవి




మెట్రో న్యూస్ గోదావరిఖని. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న అల్పాహార పథకాన్ని సప్తగిరి కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో స్థానిక కార్పొరేటర్ జంగాపల్లి రమాదేవి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతిరోజూ పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా పాఠశాలల్లో హాజరు శాతం పెరిగే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని సూచించారు.

కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ (ఉూూుజ) చైర్మన్ శోభ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, శివాని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ పొట్ట సురేందర్‌ను పరామర్శించిన ప్రజాసంఘాల జేఏసీ నాయకులు



జగిత్యాల జిల్లా/కోరుట్ల, అక్టోబర్ 03 (మెట్రో న్యూస్) : కోరుట్ల పట్టణంలోని 16వ వార్డు కౌన్సిలర్ పొట్ట సురేందర్ తండ్రి పొట్ట గంగాధర్ గల్ఫ్‌లో మృతి చెందగా ఈమధ్యనే గల్ఫ్ నుంచి మృతదేహాన్ని తీసుకురాగా, కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. తండ్రిని కోల్పోయిన విషాదంలో ఉన్న పొట్ట సురేందర్‌ను శనివారం తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డా. పేట భాస్కర్ జేఏసీ నాయకులతో కలిసి సురేందర్ ను పరామర్శించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా గంగాధర్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా నాయకులు ఎలిశెట్టి గంగారెడ్డి, బండారి శంకర్, ఇట్యాల రాజేందర్, జగ్గయ్య, డా. అబ్దుల్లా, శనివారపు రాజేష్, మోర్తాడ్ రాజశేఖర్ తదితరులు పాల్గొని పొట్ట సురేందర్‌ను పరామర్శించారు.

## ఐటీఐ కళాశాలలో మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



తంగళ్లపల్లి, మెట్రో న్యూస్:ఇందిరమ్మ కాలనీలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో శనివారం (అక్టోబర్ 3) మాదకద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిరిసిల్ల రూరల్ సీఐ నాగేశ్వర్ రావు,ఎస్సై అశోక్ లు హాజరై విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, వాటికి దూరంగా ఉండాల్సిన ఆవశ్యకతపై వివరించారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులు, ఆన్‌లైన్ మోసాల విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటీపీ వంటి వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని తెలిపారు. విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుని, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని పోలీసులు సూచించారు.

# రాష్ట్రానికే ఆదర్శంగా 'గ్రీన్ కరీంనగర్'

### పచ్చదనం.. పరిశుభ్రత.. పర్యావరణ పరిరక్షణలో ట్రాన్స్‌జెండర్ల భాగస్వామ్యం

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్, బ్యూరో మెట్రో న్యూస్పచ్చదనం పెంపు, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ట్రాన్స్‌జెండర్ల ఆధ్వర్యంలో 'గ్రీన్ కరీంనగర్' కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచేలా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ట్రాన్స్‌జెండర్లు ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుని తమకు లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ట్రాన్స్‌జెండర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టనున్న 'గ్రీన్ కరీంనగర్' కార్యక్రమం పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. రాష్ట్ర ట్రాంజెండర్స్ అసోసియేషన్

అడ్వైజర్ ఈవీ శ్రీనివాసరావు నేతృత్వంలో, జిల్లా అధ్యక్షురాలు ఆశ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

రెడ్‌క్రాస్ సొసైటీలో సభ్యత్వం పొందిన ట్రాన్స్‌జెండర్లకు కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తింపు కార్డులను అందజేశారు.

**సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి..**

కలెక్టర్ మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్లలో చాలామంది విద్యావంతులు, వివిధ రంగాల్లో నైపుణ్యం కలిగినవారు ఉన్నారని తెలిపారు. తమ ప్రతిభకు తగిన అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. సమాజంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు పొందేందుకు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అన్నారు.

**'గ్రీన్ కరీంనగర్'కు శాఖల సహకారం**

ఆదర్శ్ హెల్పింగ్ హ్యాండ్స్, రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో 'గ్రీన్ కరీంనగర్' కార్యక్రమాన్ని నిర్వహించాలనే నిర్ణయం మంచి పరిణామమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో పచ్చదనం పెంపు, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కోసం ట్రాన్స్‌జెండర్లు వాలంటీర్లుగా పనిచేయడం స్ఫూర్తిదాయకమన్నారు.

ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు మున్సిపల్, అటవీ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో త్వరలో సమావేశం నిర్వహించి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.

అర్హులైన ట్రాన్స్‌జెండర్లకు రేషన్ కార్డులతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పథకాలు, అందుబాటులోకి వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రాంజెండర్స్ అసోసియేషన్ అడ్వైజర్ ఈవీ శ్రీనివాసరావు, ఆదర్శ హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షురాలు ఆశ, ట్రాన్స్‌జెండర్ల ప్రతినిధులు సింధు, రోహణ, వైష్ణవి, పూజ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



జగిత్యాల జిల్లా/మెట్ పల్లి/ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 03 (మెట్రో న్యూస్) : ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని, మెట్పల్లి పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న వసతి, భోజనం, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలను పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహాల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన తాగునీరు, సక్రమమైన పారిశుధ్య నిర్వహణ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై వారితో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా వసతి గృహాల్లో అదనంగా నిర్మిస్తున్న వంటశాల, గదుల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయో, ఇప్పటివరకు ఎంత మేరకు పనులు పూర్తయ్యాయో, మిగిలిన పనులను ఎప్పటిలోగా పూర్తి చేయవచ్చో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు సమకూర్చడంతో పాటు, నిర్మాణంలో ఉన్న అదనపు సదుపాయాలను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ పరిశీలనలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహారావు, ఈఈ, పీఆర్ అధికారి లక్ష్మణరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి జై రాజ్, మండల తహసీల్దార్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మత్స్యశాఖ సంఘం కమిటీ ఎన్నికలు



మెట్రో న్యూస్, శ్రీరాంపూర్: పెద్దపెల్లి జిల్లా శ్రీరాంపూర్ మండల కేంద్రం శ్రీరాంపూర్ గ్రామంలో మత్స్య శాఖ సంఘం కమిటీ ఎన్నికలు నిర్వహించగా 27 మంది నామినేషన్లు వేయగా 18 మంది వారి నామినేషన్లు ఉపసంహరించుకోగా9మందిఏకగ్రీవంగాఎన్నుకోబడగా వారి నుండి కమిటీ అధ్యక్షునిగాచెప్పాలసదయ అధ్యక్షునిగా,ఉపాధ్యక్షునిగా చిలువేరురమేష్,కోశాధికారిగా కొలిపాక అన్వేష్, సహాయకార్యదర్శిగాబంగారి నవీన్ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల అధికారి రాజ్ కుమార్ తెలపడం జరిగినది. నూతనంగా ఎన్నికైన కమిటీకి సర్పంచ్ బంగారు రమేష్ శాలువాలతో సన్మానించి సత్కరించడం జరిగినది. మా కమిటీ ఎన్నికకు సహకరించిన మత్స్య శాఖ సభ్యులందరికీ అందరికీకృతజ్ఞతలుతెలపడం జరిగినది. ప్రభుత్వ నుండి వచ్చే సంక్షేమ పథకాలు ఇతర ప్రయోజనాలను అర్హులైన ప్రతి సభ్యునికి అందే విధంగా చేసి ముదిరాజ్ బెస్త కులస్తులందరికీ మా వంతుసహాయసహకారాలు అందిస్తామనిఈసందర్భంగా వారు తెలిపారు. స్థానిక ఎస్సై గట్ల సుధాకర్ వారి ఆధ్వర్యంలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగినందుకు వారికి నూతన కమిటీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# క్యాన్సర్ రోగుల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక చికిత్స సౌకర్యాలు

**యశోద ఆసుపత్రి క్లినికల్ డైరెక్టర్, మెడికల్ ఆంకాలజిస్ట్, హ్యూమటాలజిస్ట్ డాక్టర్ భరత్ ఎ. వస్వని**

నిజామాబాద్, అక్టోబర్ 3( మెట్రోన్యూస్ )యశోద హాస్పిటల్‌లోని క్యాన్సర్ విభాగం రోగుల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకమైన, సమగ్ర క్యాన్సర్ చికిత్సలను అందిస్తుందని యశోద ఆసుపత్రి క్లినికల్ డైరెక్టర్, మెడికల్ ఆంకాలజిస్ట్, హ్యూమటాలజిస్ట్ డాక్టర్ భరత్ ఎ. వస్వని అన్నారు . శనివారం జిల్లాకేంద్రంలోని యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధునిక పరీక్షల ద్వారా ప్రతి రోగికి సరైన చికిత్స ప్రణాళికను తయారు చేస్తామన్నారు.క్లిష్టమైన కేసులను వివిధ విభాగాల నిపుణులైన వైద్యులతో కలిసి చర్చించి, ఉత్తమ చికిత్సను నిర్ణయిస్తామన్నారు . కీమోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, ఇమ్యూనోథెరపీ, కార్ -టీ సెల్ థెరపీ వంటి అనేక చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు.క్యాన్సర్‌కు సంబంధించిన అత్యవసర పరిస్థితులను కూడా నిర్వహిస్తామని వెల్లడించారు . రోగుల సౌకర్యం కోసం డే-కేర్ కీమోథెరపీ సేవలు అందిస్తామని,అవసరమైనప్పుడు రోబోటిక్ సర్జరీ, హిపేక్ వంటి ఆధునిక చికిత్సలు కూడా అందిస్తామన్నారు..ఆధునిక




సాంకేతికత, నిపుణులైన వైద్యుల సహకారంతో ప్రతి క్యాన్సర్ రోగికి సాధ్యమైనంత ఉత్తమమైన చికిత్స అందించడానికి కృషి చేస్తామన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో మార్కెటింగ్ మేనేజర్ శ్రీరాం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి ఆధ్వర్యంలో అక్టోబర్ 7 న నిరసన ర్యాలీ

నిజామాబాద్, అక్టోబర్ 3( మెట్రోన్యూస్ )ఇండియా కూటమి ఆధ్వర్యంలో అక్టోబర్ 7 న నిరసన ర్యాలీ చేపడుతున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కె. నగేష్ రెడ్డి అన్నారు.ఏఐసీసీ ఆదేశాల మేరకు ఇండియా కూటమిలో ఉన్న మిత్ర పక్షలతో కలిసి శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటిపల్లి నగేష్ రెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా నగేష్ రెడ్డి మాట్లాడుతు కేంద్ర ఎన్నికల సంఘము నిర్వహిస్తున్న సర్ కార్యక్రమం పూర్తిగా బీజేపీ పార్టీకి అనుకూలంగా ఉందని, కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలనీ అఖిల పక్షం తరుపున డిమాండ్ చేస్తున్నమని, ఆయనను తొలగించేతవరకు ఈ వారం రోజుల పాటు కాంగ్రెస్ పార్టీ, మిత్ర పక్షాలతో కలిసి వివిధ పద్ధతులలో నిరసనలు చేస్తామని తెలిపారు.దేశ ప్రధాని మోదీ, అమిత్ షా లకి కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తొత్తుగా వ్యవహారిస్తునరని, రాష్ట్రములో సర్ ప్రోగ్రాంలో కొన్ని లక్షల మంది ఓట్లు తొలగించారని,వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు కాపాడే బాధ్యత కాంగ్రెస్ పార్టీ మిత్ర పక్షాలు తీసుకుంటాయన్నారు.స్వాతంత్రం వచ్చి 79సంవత్సరాలలో దేశంలో అనేక పార్టీలు దేశాన్ని పాలించయని ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి ఓటర్ల సవరణను చేస్తారని దాంట్లో భాగంగా బీజేపీ ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘము రెండు కలిసి బీజేపీ కి అనుకూలంగా ఉన్న ఓట్లను ఉంచి మిగతా ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని, పశ్చిమ బెంగాల్ లో మమత బెనర్జీ సర్ వల్లనే ఓడిపోయారని ఈ విధంగా అన్ని రాష్టాలలో అమలు చేసే ప్రయత్నం బీజేపీ, కేంద్ర ఎన్నికల సంఘం చేస్తున్నాయని మండిపడ్డారు.జాతీయ ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఇచ్చిన పిలుపులో భాగంగా నిజామాబాద్ జిల్లా అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో




సోమ,మంగళవారలలో మండల కేంద్రాలలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలో బారీ నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ , వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్ , సీపీఐ ఏం ఎల్ వనమాల కృష్ణ , ఆర్ ఎస్ పి జిల్లా కార్యదర్శి కటారి రాములు , సీపీఎం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్ రాములు , సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, సీపీఐ ఏం ఎల్ నగర కార్యదర్శి సుధాకర్ , సయ్యద్ ఫెరోజ్ అలీ , రఘురామ్, పిట్ల నరేష్, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు సరైన మార్గనిర్దేశం చేయాలి-- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 03, (మెట్రో ఈవినింగ్స్): విద్యార్థుల్లో సామాజిక స్పృహను పెంపొందించి, వారు జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించేలా ఉపాధ్యాయులు సరైన మార్గనిర్దేశం చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ట్రస్మా రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులను అభినందించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులతో తల్లిదండ్రులతో పాటు ఎక్కువ సమయం గడిపేది ఉపాధ్యాయులేనని అన్నారు. విద్యార్థుల ప్రవర్తన, ఆలోచనా విధానం, మనస్తత్వంలో వచ్చే మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, అవసరమైన సమయంలో వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. పిల్లలు తమ సమస్యలను తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులతో కూడా పంచుకునే అవకాశం ఉన్నందున పాఠశాలల్లో వారికి సురక్షితమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి



బాధ్యత అన్నారు.

ఆధునిక సాంకేతిక యుగంలో సామాజిక మాధ్యమాలు సమాచార వినియోగానికి ఎంతగానో ఉపయోగపడుతున్నప్పటికీ, వాటి అధిక వినియోగం విద్యార్థులపై ప్రతికూల ప్రభావం చూపకుండా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా, విజ్ఞతతో వినియోగించేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.

విద్యార్థులు ఆపదకర పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు వాటిని ఎలా గుర్తించాలి, ఎలా స్పందించాలి, ఎవరిని సంప్రదించాలి అనే అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో షీ టీమ్ బృందం ఆధ్వర్యంలో గుడ్ టచ్--బ్యాడ్ టచ్, బాలల రక్షణ, సైబర్ భద్రత తదితర అంశాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రచారి, ట్రస్మా రాష్ట్ర నాయకులు శివరాత్రి యాదగిరి, రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, డి.టి.ఓ. శ్రీనివాస్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ గౌడ్, కరస్పాండెంట్లు, ఉత్తమ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి వేళ హంగామా చేస్తే చర్యలు తప్పవు

**పోలీసులపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు**

**వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య హెచ్చరిక**

మెట్రో న్యూస్, మహబూబ్‌నగర్ క్రైమ్. అర్ధరాత్రి వేళ బహిరంగ ప్రదేశాల్లో గొడవలు, హంగామా చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించడంతో పాటు విధుల్లో ఉన్న పోలీసులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మహబూబ్‌నగర్ వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య హెచ్చరించారు. పోలీసులపై ఆధారాలు లేకుండా తప్పుడు ఆరోపణలు చేయడం కూడా చట్టపరమైన చర్యలకు దారితీస్తుందని స్పష్టం చేశారు.మార్చి 2న అర్ధరాత్రి 12 గంటల అనంతరం హబీబ్‌నగర్ ప్రాంతం నుంచి డయల్-112కు సమాచారం అందడంతో వన్‌టౌన్ పరిధిలో బీట్ విధుల్లో ఉన్న సిబ్బంది వెంటనే బైక్‌పై అక్కడికి చేరుకున్నారు. అక్కడ




జరుగుతున్న గొడవను అదుపులోకి తీసుకుని పరిస్థితిని చక్కదిద్దారు. ఈ క్రమంలో ఓ వ్యక్తి సైకిల్‌పై వేగంగా వెళ్తూ అదుపుతప్పి కిందపడటంతో తలకు గాయమైనట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. అనంతరం అతను సమీపంలోని ఓ ఇంట్లోకి వెళ్లగా, ఇంటి యజమానులు అపరిచిత వ్యక్తిగా భావించి బయటకు పంపించినట్లు పోలీసులు తెలిపారు.

## ఆర్మూర్ అభివృద్ధి రాకేష్ రెడ్డి తోటే సాధ్యం - బిజెపి నాయకులు




ఆర్మూర్, అక్టోబర్ 03 ( మెట్రో న్యూస్ ) చిల్లర రాజకీయం మానుకోవాలి అభివృద్ధి కి సహకరించండి అని ఆర్మూర్ నియోజకవర్గం బిజెపి నాయకులు మీడియా సమావేశంలో కోరడం జరిగింది, శనివారం నాడు ఆర్మూర్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు మందుల బాలు ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఇటీవల రెండు పడక గదుల పంపిణీ కార్యక్రమం జరిగాయని అవకతవకలు జరిగాయంటూ ప్రతిపక్షాలు ఆర్మూర్ లో నిందలు వేస్తున్నాయని ప్రతిదీ అధికారుల సమక్షంలో మాత్రమే జరిగిందని కేంద్రం నుంచి నిధులు రావడం అదే చివరి రోజు అని అందుకే కొంతమంది లబ్ధిదారులకైన ప్రయోజనం చేకూరాలని ఇండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని మంత్రిని ఒప్పించి ఇండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టిన ఎమ్మెల్యేకు అభినందనలు తెలపాల్సింది పోయి నిందలు వేస్తూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని అలాగే ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో ఇంటిగ్రేటెడ్ మున్సిపల్ కార్యాలయం ఇంటిగ్రేట్ రెవెన్యూ కార్యాలయం ఒకే చోటు ఉండటం వల్ల ప్రజలకు వేసులుబాటు అవుతుందని ఎమ్మెల్యే అభివృద్ధి లో రాజకీయాలకతీతంగా నాయకులను కలుస్తూ నిధులు మంజూరయ్యే విధంగా చూస్తున్నాడని దమ్ముంటే నిధులు తేవాలి కానీ వచ్చిన నిధులను ఆపే విధంగా చూడడమే ఉందని పట్టణానికి మధ్యలో మున్సిపల్ కార్యాలయం ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ కార్యాలయం ఉండాలని మార్కెట్ పట్టణ శివారులో ఉంటే దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయని నాయకులన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కేవలం రాజకీయ పబ్బం కోసం మాత్రమే మాట్లాడుతున్నారని అవినీతి పనులు కాంగ్రెస్ నాయకులకు అలవాటని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, నూతన శ్రీనివాస్ రెడ్డి, పుల్కం వేణు, వివేక్, కలిగోడు గంగాధర్ ఉదయ్ గౌడ్ కలిగొట్ ప్రశాంత్, ఆకుల రాజు కౌన్సిలర్లు యామాద్రి భాస్కర్, బొట్టు రాజు, పాన్ శీను, అరుణ్, దొండిశ్వర్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఐఆర్ నోటీసులు ప్రతి నోటీసుదారునికి అందేలా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**





జగిత్యాల జిల్లా/మెట్ పల్లి, అక్టోబర్ 03 (మెట్రో న్యూస్) : ఎస్ఐఆర్ నోటీసులు ప్రతి నోటీసుదారునికి అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మెట్ పెల్లి ఆర్డీవో కార్యాలయంలో ఎస్ఐఆర్ (ూ×=) ప్రక్రియకు సంబంధించి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా జారీ చేసిన నోటీసులు ప్రతి నోటీసుదారునికి తప్పనిసరిగా అందేలా బీఎల్‌వోలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. నోటీసుల పంపిణీలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా, ప్రతి నోటీసుదారునికి సకాలంలో నోటీసులు అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. నోటీసులు అందించిన వివరాలను పక్కాగా నమోదు చేయడంతో పాటు, పంపిణీ ప్రక్రియను బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని బీఎల్‌వోలకు స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, పకడ్బందీగా జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నోటీసుల జారీ, పంపిణీ, స్వీకరణకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రక్రియను సక్రమంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహారావు, కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి, మెట్ పెల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సంబంధిత మండల తహసీల్దార్లు, బీఎల్‌వోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ దీపక్ రావు నిర్లక్ష్యమే రైతును బలితీసుకుందా..?

**భూ,సమస్య,తీర్చకపోవడంతో,తహసీల్దార్, కార్యాలయంలోనే రైతు ఆత్మహత్య**



కోయిలకొండ (మెట్రో న్యూస్)భూ సమస్య పరిష్కారం కాక తీవ్ర మనస్తాపానికి గురైన ఓ రైతు తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలోనే చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కోయిలకొండ మండల కేంద్రంలో తీవ్ర కలకలం రేపింది. మండల తహసీల్దార్ దీపక్ రావు అలసత్వం, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరే రైతు బలవన్మరణానికి కారణమంటూ మృతుడి బంధువులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కోయిలకొండ మండలం పారుపల్లి గ్రామానికి చెందిన రైతు లావప్ప (53)కు వంశపారంపర్యంగా 19 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. అయితే, ప్రస్తుతం ఆయన ఆధీనంలో 18 ఎకరాలు మాత్రమే ఉండగా, మిగిలిన ఒక ఎకరం భూమి తన పక్క పొలం రైతుల అధీనంలో ఉందని గుర్తించాడు. సర్వే నిర్వహించి తనకు రావాల్సిన ఆ ఎకరం భూమిని ఇప్పించాలని కోరుతూ లావప్ప తహసీల్దార్ దీపక్ రావుతో పాటు ఇతర రెవెన్యూ అధికారులకు పలుమార్లు లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసుకున్నాడు.తనగోడు,వెళ్లబోసుకునేందుకు లావప్ప ఎన్నో రోజులుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా తహసీల్దార్ దీపక్ రావు గానీ, సంబంధిత అధికారులు గానీ పట్టించుకోలేదు. సమస్య పరిష్కరించడంలో అధికారులు చూపిన నిర్లక్ష్యంతో తీవ్ర నిరాశ, వేదనకు గురైన లావప్ప.. చివరకు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని చెట్టుకే ఉరేసుకుని తనువు చాలించాడు.కార్యాలయ ఆవరణలోనే రైతు శవమై వేలాడుతుండడం చూసి స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. న్యాయం చేయాల్సిన అధికారే నిర్లక్ష్యం వహించడం వల్లే తమ రైతు ప్రాణాలు కోల్పోయాడని, తహసీల్దార్ దీపక్ రావుపై తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని మృతుడి కుటుంబసభ్యులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# భూ సమస్యల దరఖాస్తులు పెండింగ్ లో ఉంచకూడదు





### భూముల రీ సర్వే ప్రక్రియ వేగవంతంగా చేయాలి కలెక్టర్ భవేశ్ మిశ్రా.

మెట్రో న్యూస్, నిర్మల్ ప్రతినిధి:- జిల్లాలో భూ సమస్యలకు సంబంధించి అన్ని దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో భూ సంబంధిత దరఖాస్తుల పరిష్కారం, భూముల రీ సర్వే పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల వారిగా పెండింగ్ లో ఉన్న భూ భారతి, రెవెన్యూ సదస్సులు, సదాబైనమా, దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. సర్వే బృందం మొత్తం తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, ఆర్డీవో దేవీదాస్, రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల డీపీఆర్ఓ పోస్టుపై అస్పష్టత..!







### పోస్టింగ్ ఒకచోట.. విధులు మరోచోటా?

### హైదరాబాద్ ఐఅండ్‌పీఆర్ కమిషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు

### సిరిసిల్ల డీపీఆర్ఓ పోస్టుకు సంబంధించిన వేతన చెల్లింపులపై ప్రశ్నలు

### ఇన్‌చార్జి డీపీఆర్ఓగా శ్రీనివాస చారి కేటాయింపు...

### పదవీ విరమణతో మళ్లీ ఖాళీ కుర్చీ

### జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల జారీలో భారీ జాప్యం

### జిల్లా సమాచార శాఖలో బాధ్యతల నిర్వహణపై లేవనెత్తుతున్న ప్రశ్నలు

రాజన్న సిరిసిల్ల,అక్టోబర్ 03 (మెట్రో ఈవినింగ్స్):రాజన్న సిరిసిల్ల జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖలో డీపీఆర్ఓ పోస్టింగ్, విధుల నిర్వహణ, ఇన్‌చార్జి బాధ్యతలు, పెండింగ్ పనులు తదితర అంశాలపై పలు ప్రశ్నలు, ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా జిల్లా డీపీఆర్ఓగా పోస్టింగ్ కొనసాగుతున్న ఒక అధికారి హైదరాబాద్‌లోని ఐఅండ్‌పీఆర్ కమిషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. అదే సమయంలో సిరిసిల్ల జిల్లా డీపీఆర్ఓ పోస్టుకు సంబంధించిన వేతనం కూడా కొనసాగుతోందన్న ఆరోపణలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, ఈ అంశంపై శాఖాపరమైన ఉత్తర్వులు, సర్వీస్ రికార్డులు, విధుల కేటాయింపు వివరాల ఆధారంగా సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖలో డీపీఆర్ఓ పోస్టు కొంతకాలంగా పూర్తిస్థాయిలో భర్తీ కాకపోవడంతో, సీపీఓగా విధులు నిర్వహిస్తున్న పి.బి. శ్రీనివాస చారిని సుమారు రెండు నెలల క్రితం ఇన్‌చార్జి డీపీఆర్ఓగా నియమించినట్లు సమాచారం. అయితే సీపీఓగా ఆయన నిర్వహిస్తున్న పదవికి మూడు రోజుల క్రితమే పదవీ విరమణ చేయడంతో, ప్రస్తుతం జిల్లా సమాచార శాఖలో డీపీఆర్ఓ బాధ్యతలను ఎవరు నిర్వహిస్తున్నారు? పెండింగ్‌లో ఉన్న పనులను ఎవరు పర్యవేక్షిస్తున్నారు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.జిల్లా స్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారం, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అధికారిక సమాచారం ప్రజలకు చేరవేయడం, అధికారిక ప్రకటనలు, ప్రెస్‌నోట్లు విడుదల చేయడం, మీడియా సమన్వయం, ప్రభుత్వ కార్యక్రమాల కవరేజీకి సంబంధించిన ఏర్పాట్లు తదితర కీలక బాధ్యతలను సమాచార, పౌర సంబంధాల శాఖ నిర్వహించాల్సి ఉంటుంది.ఇలాంటి ప్రాధాన్యత కలిగిన శాఖలో డీపీఆర్ఓ పోస్టు ఖాళీగా ఉండటంతోపాటు, ఇన్‌చార్జి అధికారిగా ఉన్న వ్యక్తి పదవీ విరమణ చేయడం వల్ల ప్రస్తుతం శాఖాపరమైన పనుల పర్యవేక్షణ ఏ విధంగా కొనసాగుతోంది? అన్నది చర్చనీయాంశంగా మారింది.ఇదిలా ఉండగా, గత కొన్ని సంవత్సరాలుగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు శాశ్వత డీపీఆర్ఓను నియమించకుండా వివిధ సందర్భాల్లో ఇతర శాఖలకు చెందిన అధికారులకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సమాచార, పౌర సంబంధాల శాఖకు సంబంధించిన ప్రత్యేక విధానాలు, మీడియా సమన్వయం, ప్రభుత్వ ప్రచార కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత శాఖకు చెందిన అధికారులే బాధ్యతలు నిర్వహించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇన్‌చార్జి వ్యవస్థ కొనసాగుతున్న నేపథ్యంలో విధుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి? వాటిని అధిగమించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏమైనా చేశారా? అనే అంశాలపై కూడా స్పష్టత అవసరమవుతోంది.

**అక్రెడిటేషన్ కార్డుల జారీలో భారీ జాప్యం :**

మరోవైపు జిల్లాలోని జర్నలిస్టులకు సంబంధించిన అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ కూడా పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. అక్రెడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న పలువురు జర్నలిస్టులు తమ కార్డుల కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో, దరఖాస్తుల పరిశీలన ఏ దశలో ఉంది? కమిటీ స్థాయిలో ఏమైనా ప్రక్రియ మిగిలి ఉందా? కార్డుల జారీకి ఆలస్యం కావడానికి కారణాలేమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో ప్రస్తుతం జిల్లా సమాచార శాఖలో అధికారుల కొరత, ఇన్‌చార్జి వ్యవస్థ, పదవీ విరమణ వంటి పరిణామాలు అక్రెడిటేషన్ ప్రక్రియపై ప్రభావం చూపుతున్నాయా? అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

**హైదరాబాద్‌లో విధులు.. సిరిసిల్ల పోస్టింగ్ ఎలా?**

ఇక హైదరాబాద్‌లో విధులు నిర్వహిస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారికి రాజన్న సిరిసిల్ల జిల్లా డీపీఆర్ఓ పోస్టింగ్ ఏ విధంగా కొనసాగుతోంది? ఆయనను హైదరాబాద్‌లో విధులు నిర్వహించేందుకు అనుమతిస్తూ ఏమైనా అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయా? సిరిసిల్ల జిల్లా డీపీఆర్ఓ పోస్టుకు సంబంధించిన బాధ్యతలు ఎవరు నిర్వహిస్తున్నారు? విధుల కేటాయింపు ఏ ఉత్తర్వుల మేరకు జరిగింది? అనే ప్రశ్నలు ప్రస్తుతం ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

అదేవిధంగా సంబంధిత అధికారి ఏ పోస్టుకు అనుగుణంగా వేతనం పొందుతున్నారు? సిరిసిల్ల జిల్లా డీపీఆర్ఓ పోస్టుకు సంబంధించిన వేతన చెల్లింపులు కొనసాగుతున్నాయా? లేక హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న విధులకు అనుగుణంగా వేతన చెల్లింపులు జరుగుతున్నాయా? అనే అంశాలపైనా స్పష్టత రావాల్సి ఉంది. అయితే ఈ అంశాలకు సంబంధించి అధికారిక పత్రాలు, ఉత్తర్వులు, సర్వీస్ రికార్డులు పరిశీలించిన అనంతరం మాత్రమే వాస్తవ పరిస్థితి స్పష్టమయ్యే అవకాశం ఉంది.

పూర్తిస్థాయి డీపీఆర్ఓ నియామకంపై ఎదురుచూపులు :

గత కొన్ని సంవత్సరాల నుండి సమాచార, పౌర సంబంధాల శాఖలో డీపీఆర్ఓ పోస్టుకు సంబంధించి పూర్తిస్థాయి నియామకం లేకపోవడం, తరచూ ఇన్‌చార్జి అధికారులతోనే వ్యవహారాలు కొనసాగించడం వల్ల శాఖ కార్యకలాపాలపై ప్రభావం పడుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారం, మీడియా సమన్వయం, అధికారిక సమాచారం విడుదల, జర్నలిస్టులకు సంబంధించిన వివిధ ప్రక్రియలు నిరంతరం కొనసాగాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో పూర్తిస్థాయి అధికారిని నియమించాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు.ప్రస్తుతం ఇన్‌చార్జి డీపీఆర్ఓగా బాధ్యతలు నిర్వహించిన పి.బి. శ్రీనివాస చారి కూడా పదవీ విరమణ చేయడంతో, ఆయన స్థానంలో కొత్తగా ఎవరికి బాధ్యతలు అప్పగిస్తారు? జిల్లా సమాచార శాఖలో రోజువారీ కార్యకలాపాలను ఎవరు పర్యవేక్షిస్తారు? పెండింగ్‌లో ఉన్న ఫైళ్లు, అధికారిక ప్రకటనలు, మీడియా సమన్వయం, అక్రెడిటేషన్ దరఖాస్తుల పరిశీలన వంటి అంశాలను ఎవరు ముందుకు తీసుకెళ్తారు? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే అధికారిక స్పష్టత ఇస్తేనే ఈ సందేహాలకు తెర పడే అవకాశం ఉన్నట్లు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## బాక్సింగ్ పోటీల్లో కేజీబీవి విద్యార్థుల ఉత్తమ ప్రతిభ



మెట్రో న్యూస్, దిలావర్‌పూర్:-స్కూల్ గేమ్స్ (ఎస్. జీ.ఎఫ్) ఫేడరేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30 బుధవారం రోజున నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జోనల్ స్థాయి బాక్సింగ్ పోటీల్లో కేజీబీవీ దిలావర్‌పూర్ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు.పాఠశాలకు చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం యు.పల్లవి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. పదవ తరగతికి చెందిన విద్యార్థినులు కె.దివ్య, జి.అక్షయ, ఎం.వాసవిలు ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకాలను సాధించారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు ఎం.అపర్ణ, పీఈటీ ఎ.జయ, ఉపాధ్యాయత బృందం, బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు చందుల స్వామి అభినందించారు. విద్యార్థులు రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఎస్ఐఆర్ నోటీసులు ప్రతి నోటీసుదారునికి అందేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్





జగిత్యాల జిల్లా/మెట్ పల్లి, అక్టోబర్ 03 (మెట్రో న్యూస్) : ఎస్ఐఆర్ నోటీసులు ప్రతి నోటీసుదారునికి అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మెట్ పెల్లి ఆర్డీవో కార్యాలయంలో ఎస్ఐఆర్ (ూ×=) ప్రక్రియకు సంబంధించి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా జారీ చేసిన నోటీసులు ప్రతి నోటీసుదారునికి తప్పనిసరిగా అందేలా బీఎల్‌వోలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. నోటీసుల పంపిణీలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా, ప్రతి నోటీసుదారునికి సకాలంలో నోటీసులు అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. నోటీసులు అందించిన వివరాలను పక్కాగా నమోదు చేయడంతో పాటు, పంపిణీ ప్రక్రియను బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని బీఎల్‌వోలకు స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, పకడ్బందీగా జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నోటీసుల జారీ, పంపిణీ, స్వీకరణకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రక్రియను సక్రమంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహారావు, కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి, మెట్ పెల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సంబంధిత మండల తహసీల్దార్లు, బీఎల్‌వోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



జగిత్యాల జిల్లా/మెట్ పల్లి/ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 03 (మెట్రో న్యూస్) : ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని, మెట్పల్లి పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న వసతి, భోజనం, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలను పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహాల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన తాగునీరు, సక్రమమైన పారిశుధ్య నిర్వహణ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై వారితో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా వసతి గృహాల్లో అదనంగా నిర్మిస్తున్న వంటశాల, గదుల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయో, ఇప్పటివరకు ఎంత మేరకు పనులు పూర్తయ్యాయో, మిగిలిన పనులను ఎప్పటిలోగా పూర్తి చేయవచ్చో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు సమకూర్చడంతో పాటు, నిర్మాణంలో ఉన్న అదనపు సదుపాయాలను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ పరిశీలనలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహారావు, ఈఈ, పీఆర్ అధికారి లక్ష్మణరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి జై రాజ్, మండల తహసీల్దార్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.